SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRA

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా?

303409

ఆంధ్రపత్రిక

ఆంధ్ర పత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 13—50
నెల చందా 4—50
తపాలా. ఆంధ్ర పత్రిక.

Regd. H. No 506 FOUNDER DESODHARAKA K NAGESWARARAO సంపుటం 56. సంచిక 275

విజయవాడ, శుక్రవారం 9 - 1 - 1970 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

తమిళనాడులో ఆహారధాన్యాలపై కంట్రోలు తక్షణం తొలగింపు

లోకు వర్తకులనుంచి తెవీ సేకరణ: రైతులు అమ్మజూపితే ధాన్యం కొనుగోలు

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రకటన

రూపాయికి పడి బియ్యం పథకం కొనసాగింపు:

మద్రాసు, జనవరి 8

తమిళనాడులో నేడు ఆహార ధాన్యాలపై కంట్రోళ్లు ఎత్తివేశారు.

మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఈ విషయం ప్రకటించారు.

మార్పు సాధ్యం జరిగేందుకుగాను జనవరి మధ్యాంతంవరకు రేషన్ దుకాణాలు కొనసాగుతాయని శ్రీ కరుణానిధి తమ ప్రకటనలో తెలియజేశారు.

"మద్రాసు నగరంలోను, దానిచుట్టూ వున్న ప్రాంతాలలోనూ, కోయంబత్తూరు లోనూ అమలులో ఉన్న చట్టబద్ధమైన రేషనింగ్‌ను తొలగించి, స్వేచ్ఛా విపణిలో బియ్యం స్వేచ్ఛగా అమ్ముకొనిస్తాము." అని కూడా ఆయన తెల్పారు.

అయితే కోయంబత్తూరులోనూ, మద్రాసు నగరం, దాని పరిసర ప్రాంతాలలోనూ రూపాయికి పడి బియ్యం ఇచ్చే పథకం కొనసాగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. కాని ఈ పథకాన్ని నెలకు రు. 200 లు, అంతకులోపు ఆదాయం వచ్చే వారికి పరిమితం చేస్తారు.

వరి సమృద్ధిగా పండే తంజావూరు జిల్లా సరిహద్దులలో మినహా రాష్ట్రంలోని చెక్‌పోస్టులన్నిటిని రద్దుచేయడం జరుగుతుందని శ్రీ కరుణానిధి ప్రకటించారు. తంజావూరి మినహా మిగతా అన్ని ప్రాంతాలలో ఆహార ధాన్యాల అంతర్ జిల్లా రవాణాపై ఆంక్షలు అన్నిటినీ తొలగిస్తారు.

అయితే రాష్ట్ర సరిహద్దులలోని చెక్‌పోస్టులు కొనసాగుతాయి. ఇతర రాష్ట్రాలు ఆహార ధాన్యాల దిగుమతివాణాను విధించేందుకు కట్టుదిట్టమైన సమయం ఉంటుంది. ఆహార ధాన్యాలను దొంగతనంగా రవాణాచేయడానికి ప్రయత్నించేవారిపై కఠినమైన చర్య తీసుకొనడం జరుగుతుందని శ్రీ కరుణానిధి హెచ్చరిక చేశారు.

ప్రభుత్వం రూపాయికి పడిబియ్యం పథకాన్ని కొనసాగించగలిగేటటుకు, అవాంతర పరిస్థితిని ఎదుర్కొనడానికి నిల్వలు సేకరించగలిగేదానికి, ధాన్యసేకరణ కార్యక్రమం కొనసాగుతుందని శ్రీ కరుణానిధి తెల్పారు. బియ్యం, ధాన్యం టోకువర్తకులు కొనుగోలుచేసే మొత్తంపరకులో ప్రభుత్వం 15 శాతం సేకరిస్తుందని కూడా ఆయన చెప్పారు.

తంజావూరు జిల్లా ప్రజల అవసరాలకు పోను, అదనంగా ప్రమాణంలో బియ్యం, ధాన్యం ఆ జిల్లానుంచి, ఇతర జిల్లాలకు తరలించవలసి ఉంటుందని ప్రభుత్వం గమనించింది. ఆ జిల్లానుంచి నిల్వలను తరలించే వరిని, వాటిలో 50 శాతం నిల్వలను సేకరణ ధరలకు ప్రభుత్వానికి అమ్మవలసిందిగా కోరడం జరుగుతుంది.

తమ పంటను స్వేచ్ఛగా ప్రభుత్వానికి అమ్మజూపే రైతులదగ్గరనుంచి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయవలసిందిగా ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు సేకరణ ధరలకంటే తక్కువ ధరలకు పంట అమ్మకోవలసి వస్తుందని రైతులు భయపడనవసరం లేదన్నారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి బాగా మెరుగుపడటం దృష్ట్యా ప్రభుత్వం కంట్రోళ్లను తొలగించాలన్న నిర్ణయానికి వచ్చిందని శ్రీ కరుణానిధి తెల్పారు.

రేషనింగు ధాన్య సేకరణ, న్యాయ సమ్మతమైన పంపిణీల మూలంగా ప్రభుత్వానికి కొంత ఖర్చు తగ్గడమే కాక, ప్రజలు ఇబ్బందులకు లోనుకావలసి వస్తుందని, ఆహార రంగంలో పరిస్థితి మెరుగుపడి ప్రస్తుత తరుణంలో కంట్రోళ్లు కొనసాగడం వల్ల నేలబంగారం కీడు ఎక్కువగా జరుగుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

వర్తకులు బాధ్యతను గుర్తెరిగి ప్రజలకు సరసమైన ధరలకు బియ్యం సరఫరా చేయగలరని ప్రభుత్వం ఆశిస్తున్నట్లు శ్రీ కరుణానిధి చెప్పారు.

ధరలు పెంచేందుకు, అక్రమ నిల్వలుచేసి కృత్రిమంగా కొరత సృష్టించడానికి ప్రయత్నించే వారిపై ప్రభుత్వం కటినమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరికనిచ్చారు.

ప్రభుత్వంవద్దతగినంత ధాన్యం నిల్వ లున్నదని, దళ్ళారులు, వాయిదా వ్యాపారులు ప్రజలను దృష్టిలో ఉంచుకుని ధరలను నిర్ణయించి తరం కనిపెట్టి ఉండటం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రజలకు హామీ యిచ్చారు.

ఈ రెండు వర్గాలవారి ప్రయోజనాలనీ దృష్టిలోనున్నా, తిరిగి రంగంలో ప్రవేశించి, అవసరమైతే మళ్లీ కంట్రోళ్లు విధించేందుకు ప్రభుత్వం వెనకాడదని, అలాంటి పరిస్థితి ఎవరూ సృష్టించకూడదని తాము చిత్తశుద్ధిగా కోరుతున్నామనీకూడా ఆయనఅన్నారు.

ఎలాంటి ఇబ్బంది లేకుండా, సరసమైన ధరలకు తగిన ప్రమాణంలో ప్రజలకు సరఫరాలు అందడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని శ్రీ కరుణానిధి పత్రికా విలేకరులకు చెప్పారు.

తెలంగాణా ప్రజాసమితి మహాసభల సన్నాహం

2500 మంది ప్రతినిధులు హాజరు కాగలరని డా. చెన్నారెడ్డి వివరణ: ఉద్యమతీవ్రతకు తగ్గ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 8: జనవరి పదిహేడవతేదీ తేదీలలో సికింద్రాబాద్ దగ్గర పద్మారావునగర్‌లో జరిగే తెలంగాణా ప్రజాసమితి మహాసభలకు రెండురోజు లయిదువందలమంది ప్రతినిధులు, మరి అంత సంఖ్య ప్రేక్షకులు హాజరు కానున్నారని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు చెప్పారు. శ్రీ నాగం కృష్ణ సన్మానసంఘం అధ్యక్షులుగా సభ సన్నాహాలకు ఏడు ఉప సంఘాలుకూడా నియమించబడ్డాయని ఆయన చెప్పారు.

నగరంలో 12 చోట్ల స్వాగత తోరణ స్తంభాలు ఏర్పాటు కాగలవని, తెలంగాణా ఉద్యమం సందర్భంగా ప్రాణ త్యాగం చేసిన వారి పేరిట పద్మారావునగరం అని నామకరణం చేయబడిందని ఆయన తెలిపారు. ప్రతినిధులకు ఏర్పాట్లు చూడడానికి అయిదువందల మంది స్వచ్ఛంద సేవకులు చేరారని, పదివేలమంది కూర్చునేందుకు వీలుగా పందిరి నిర్మాణం జరిగిందని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావుకు, తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కందా లక్ష్మణ్ బాపూజీకి ప్రజాసమితి ఉద్యమంతో తమకు సంబంధంలేదని ప్రకటించనందున ఆహ్వానాలు పంపలేదని, శ్రీ వి. బి. రాజు, శ్రీ మాకల రామచంద్రారెడ్డి ప్రభృతులకు ఆహ్వానాలు పంపుతున్నామని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

తెలంగాణాను వేరు రాష్ట్రంగా ఏర్పరిస్తే తెలంగాణా ప్రజలు తృప్తిపడతారని కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌కు తాము చెప్పామని, ఆయన ప్రధాన మంత్రి పరిస్థితిని ఎరుకపరుస్తామని తెలిపారని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

తెలంగాణా ఉద్యమంలో ఒకనిశ్చయమైన స్థితిపరిపక్వత వస్తున్నదనీ, కీలక వ్యక్తి ఒకరు ఉద్యమాన్ని తీవ్రతరం చేసే యత్నం చేస్తామని, క్రమంగా ఉద్యమం లక్ష్య సాధించే వరకు అవిచ్ఛిన్నంగా తీవ్రంగానే సాగగలదని అతను డాక్టర్ చెన్నారెడ్డి నొక్కిచెప్పారు.

పదవతేదీ పది గంటలకు పతాకోత్సవం మధ్యాహ్నం విలీనీకరణ సభ సాయంత్రం బహిరంగ సభ, పదకొండవతేదీ ఉదయం 9-30 గంటల నుంచి 1-00 వరకు మూడుగంటల నుంచి అయిదుగంటల వరకు విషయ నిర్ణయసభలు, అయిదు తరువాత బహిరంగ సభలు జరుగుతాయి.

—:—

రు. 4.61 కోట్ల బడ్జెటు

హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశంలో సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: 1970-71 సంవత్సరానికి, రు 4,61,67,812 సమతూకమైన బడ్జెట్‌ను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంలో నేడు స్థాయీ సంఘం అధ్యక్షులు శ్రీ రహమత్ అలీ సమర్పించారు.

పాతనగరం అభివృద్ధికి రు 2,50,000 మినహాయించిన ప్రాంతాల అభివృద్ధికి రు 3 లక్షలు, సికింద్రాబాదులో టపాకాయలు నిర్మాణానికి రు 2 లక్షలు, విద్యా సౌకర్యాలకు 35 వేలు, యీ బడ్జెటులో పేర్కొనబడిన ముఖ్యాంశాలు.

కమిషనరు సమర్పించిన సవరించిన జనాలను కూడా స్థాయీ సంఘం ప్రత్యేకంగా పరిశీలించటం యీసారి బడ్జెట్‌లో కొత్త విషయం 69-70కి సవరించిన అంచనాలను రు 4,32,62,362గా నిర్ణయించారు

కొత్తపన్నులేవీ బడ్జెటు అంచనాలో పొందుపర్చలేదు

విద్యుద్దీపాల దర్జీలను 2 నుంచి 3 శాతం పెంచాలని కమిషనర్ ప్రతిపాదించారు అదనంగా రు 8,75,000 ఆదాయం రాగలదని ఆయన భావించారు. అదనపు డ్రయినేజి పన్నును 2 శాతం నుంచి 1 శాతం తగ్గించాలనిసూచించారు. ఈ విషయంలో కమిషనరు ప్రతిపాదనలపరిశీలించి స్థాయీసంఘం వాయిదా వేసింది. ప్రస్తుతక్లిష్ట ఆర్థిక పరిస్థితులలో ఆస్తిపన్ను ఏమాత్రం ఎక్కువపెంచినా ప్రజలకు కష్టనష్టాలుగుతుందని స్థాయీ సంఘం భావించింది. అదనపు డ్రయినేజి పన్ను తగ్గిస్తే సామాన్య పౌరునికి ఏమీ ఉపశమనం కలుగదని కూడా స్థాయీ సంఘం భావించింది.



గన్నవరం శ్రీ ఖండు భాయ్‌దేశాయ్ కృష్ణాజిల్లాలో పర్యటనకు నేడు విజయవాడ వచ్చారు. గన్నవరం విమానాశ్రయంలో జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి, కేంద్ర మంత్రి డా. కె. ఎల్. రావు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు ప్రభృతులు స్వాగతం పలికిన నాటి దృశ్యం.

రాజభరణాల రద్దుపై మాజీ సంస్థానాధీశులతో తుదిచర్చలు

కొత్త ఓటర్ల జాబితాలు 15వ తేదీనాటి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 8: రేపటిలోగా కూడా ఎన్నికల వోటర్ల జాబితాను పునఃపరిశీలించటం జరిగింది. సర్దుబాటు చేయబడిన కొత్త జాబితాలు ఈ నెల 15న ప్రచురింపబడుతాయి.

బొంబాయిలో ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశంలో పాల్గొని వచ్చిన ఎన్నికల ప్రధాన కమిషనర్ ప్రకటించారు. 30 నుంచి 40 మిలియన్ వోటర్లు అధికమైనారని ఆయన అంచనా వేశారు. 1967 ఎన్నికలో 25 కోట కుంది వోటర్లు ఉన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 8: రాజభరణాలను, ప్రత్యేక హక్కులను రద్దుపరచే సమస్యపై కేంద్రప్రభుత్వానికీ, మాజీ సంస్థానాధీశులకు మధ్య తుది వరుస మంతనాలు ఈ ఉదయం ఇక్కడ ప్రారంభమయ్యాయి.

మాజీ సంస్థానాధీశుల సంఘం ప్రతినిధులు దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో రెండుగంటలపాటు చర్చలు జరిపారు. మళ్లీ మధ్యాహ్నం సమాలోచనల్ల కొనసాగించడానికి వారు అంగీకరించారు.

అనంతరం దేశీయాంగ మంత్రి మాజీ సంస్థానాధీశులకు విందు ఇచ్చారు. విందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హాజరయ్యారు. అయితే చర్చలలో మాత్రం అమెపాల్గొనడం లేదు.

మాజీ సంస్థానాధీశులతో చర్చలకు ముందుగా కేంద్రమంత్రివర్గం ఈ ఉదయం సమావేశమై, రాజభరణాలు, ప్రత్యేకహక్కులు రద్దు చేయడానికి ప్రభుత్వం చేయదలచిన ప్రతిపాదనలను సమీక్షించింది. మంత్రివర్గ సమావేశానంతరం దేశీయాంగ మంత్రి మాజీ సంస్థానాధీశుల సంఘ ప్రతినిధులను కలుసుకున్నారు.

శ్రీ చవాన్ అధ్యక్షతన ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 8: రాజభరణాలకు, ప్రత్యేక హక్కులకు సంబంధించి తుది వరుస మంతనాలు ఈ ఉదయం ఇక్కడ ప్రారంభమయ్యాయి.

మాజీ సంస్థానాధీశుల సంఘం ప్రతినిధులు దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో రెండుగంటలపాటు చర్చలు జరిపారు. మళ్లీ మధ్యాహ్నం సమాలోచనల్ల కొనసాగించడానికి వారు అంగీకరించారు.

అనంతరం దేశీయాంగ మంత్రి మాజీ సంస్థానాధీశులకు విందు ఇచ్చారు. విందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హాజరయ్యారు. అయితే చర్చలలో మాత్రం ఆమె పాల్గొనడం లేదు.

మాజీ సంస్థానాధీశులతో చర్చలకు ముందుగా కేంద్రమంత్రివర్గం ఈ ఉదయం సమావేశమై, రాజభరణాలు, ప్రత్యేకహక్కులు రద్దు చేయడానికి ప్రభుత్వం చేయదలచిన ప్రతిపాదనలను సమీక్షించింది. మంత్రివర్గ సమావేశానంతరం దేశీయాంగ మంత్రి మాజీ సంస్థానాధీశుల సంఘ ప్రతినిధులను కలుసుకున్నారు.

ఇరువురు బాలుర దారుణ హత్య

బులంద్‌షహర్‌లో ప్రజల ప్రదర్శనలు

బులంద్‌షహర్, జనవరి 8: ఇటీవల ఇద్దరు విద్యార్థులను అపహరించటం వారిని హత్యచేయటం జరిగింది. దరిమిలా ఈనగరంలో దుకాణాలు మార్కెట్ లన్నీ బంద్ చేయబడినాయి. ఈ దారుణ హత్యలకు కారకులైన వారికి శిక్షలు విధించాలని నిన్ననగరంలో పెద్ద ఊరేగింపు జరిగింది.

అలీఘర్‌లోని రెండు గ్రామాలలో ఈ దారుణ హత్యలు జరిగాయి అని పోలీసు అధికారి చెప్పారు.

ఈ బాలుర మృత కళేబరాలు దొరకలేదు కాని దుస్తులు, అస్థి పంజరాలు దొరికాయి. డబ్బుకోసం ఈ హత్యలు చేశారని పేర్కొనబడుతున్నది. ఈ బాలుర తండ్రులు చాలాధనవంతులు.

సిలిగురిలో అల్లర్లు: సైన్యానికి పిలుపు

సంఘర్షణలో ఇద్దరి మృతి: గుంపుపై పోలీసు కాల్పులు: కర్ఫ్యూ విధింపు

సిలిగురి, జనవరి 8: నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగిన దౌర్జన్య చర్యలు, గృహదహనాలను పురస్కరించుకొని పౌర అధికారులకు సహాయంగా సైన్యాన్ని పిలిపించారు. నిరవధికంగా కర్ఫ్యూ విధించారు.

ఆఫీసులను తగులబెట్టి, పోలీసు వాహనాలపై దాడి జరిపిన అల్లరిమూకలను అదుపులో పెట్టేందుకు పోలీసులు కనీసం మూడు సార్లు కాల్పులు జరిపారు. పెక్కురవుండ్లు బాష్పవాయువు ప్రయోగించారు.

నేటి ఉదయం పట్టణంలో రెండు ప్రత్యర్థివర్గాల మధ్య జరిగిన సంఘర్షణలో కనీసం ఇద్దరు వ్యక్తులు మరణించారు.

పోలీసు కాల్పులలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు మరి పెక్కుమందికి కూడా తుపాకి గుండుదెబ్బలు తగిలినవి.

విన్న ఇక్కడఒక పోస్టల్ ఉద్యోగి మరణంపై నేటి ఉదయం రైలు ప్రత్యర్థి వర్గాల మధ్య బాహాబాహి సంఘర్షణలు జరగడంతో పరిస్థితి తీవ్రరూపం ధరించిందని పోలీసులు చెప్పారు.

రెండు ప్రత్యర్థి రాజకీయ వర్గాల మధ్య పోరాటంలో ఆ ఉద్యోగి తన ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తున్నది. విన్న పాటు త్రం నుంచి ఉద్రిక్తులైన గుంపు దాడులు ప్రదర్శనలు పట్టణంలో జరిగేనవి

నేడు కోర్టు భవనానికి నిప్పు పెట్టడాని ప్రయత్నించిన అల్లరిమూకను చెదరగొట్టేందుకు పోలీసులు పదేపదే పెక్కుసార్లు కాల్పులు జరిపారు.

నేటి ఉదయం గుంపు ఒక పెట్రోలు బంకుపై దాడిచేసి, సేల్స్ రోడ్డులోని పెట్రోలుకాన్లు తగులబెట్టారు. సిలిగురి ఉపవిభాగ పరిధిలో ఇప్పటికే ఆరు పత్రికా, పోస్టాఫీసు, సబ్‌డివిజనల్ ఆఫీసర్ బంగ్లాతో సహా రాళ్ళు రువ్వారు. ఆ బంగ్లాలోని టెలిఫోన్ ధ్వంసం చేశారు. అదనపు పోలీసు సూపరింటెండెంటు దార్జిలింగ్ వాహనం కూడా దెబ్బతిన్నది.

—:—

హెచ్. ఎం. టి. కార్మికుల సమ్మె

హైదరాబాద్, జనవరి 8: హిందుస్థాన్ మెషీన్ టూల్స్ కర్మాగారం (హెచ్. ఎం. టి.) హైదరాబాద్ విభాగం కార్మికులు ఇంజనీరింగ్ వేజ్‌బోర్డు సిఫార్సుల అమలు చేయాలని బోనస్ చట్టంకింద బోనస్ చెల్లించాలని క్రమశిక్షణ చర్యలన్నీ ఎత్తివేయాలని కోరుతూ విపరీతంగా సమ్మెను ప్రారంభించారు.

హెచ్. ఎం. టి. కార్మికులు, సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి పి. టి. ఐ. పిళ్లై ఎరితో మాట్లాడుతూ 1400 మంది కార్మికులలో 99 శాతం, సిబ్బంది మెజారిటీ సభ్యులు సమ్మెలో పాల్గొన్నారని చెప్పారు.

కార్మికశాఖ వివాదాలు చేసిన ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడం మధ్య సంయుక్త సంప్రదింపులు జరుపుతున్నారు.

రాష్ట్రపతి వి. వి. గిరికి శ్రీలంకలో ఘనస్వాగతం

కొలంబో, జనవరి 8: భారత రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి సతీసమేతంగా శ్రీలంకలో అయిదు రోజుల అధికార పర్యటన నిమిత్తం వచ్చినప్పుడు ఆయనకు శ్రీలంక గవర్నర్ జనరల్ సిలియం గొన్సాల్వ ఘనమైన స్వాగతం ఇచ్చారు.

రాష్ట్రపతి వి.వి. గిరి, శ్రీమతి సరస్వతీగిరి విమానంలోనుంచి దిగగానే గవర్నరు జనరల్ ఎదురొచ్చి శ్రీ గిరితో ఆప్యాయంగా కరచాలనం చేసి, అయనను గట్టిగా కౌగిలించుకున్నారు.

శ్రీ గిరికి శ్రీలంక 5 తుపాకీ వందనాలు అయిన అక్కడకు తొలి అంతర్జాతీయ అతిథి అయిన వెళ్లి ఉన్నారు.

విమానాశ్రయంలో రాష్ట్రపతికి శ్రీ గొన్సాల్వాతోపాటు ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకె, ఇతర మంత్రులు పరివారసమేతంగా స్వాగతమిచ్చినవారిలో ఉన్నారు.

సింహళీయులతో శుభదర్శనాల సందర్భంగా పుష్పగుచ్ఛాలు, డప్పులు వాద్యసమ్మేళనంతో శ్రీ గిరికి సకల లాంఛనమర్యాదలతో స్వాగతం కల్పించడ్డది.

అటుతర్వాత శ్రీ గిరి గౌరవార్థం శ్రీలంక సైనిక దళం 21 సార్లు ఫిరంగులను పేల్చింది.

శ్రీలంక చేరుకున్నవెంటనే శ్రీ గిరి 'పుష్పక్' జెట్ విమానంలో వచ్చారు. శ్రీ గిరి విమానాన్ని ఎదుర్కొని నీడ్రోలు ఛీఫ్ ఆఫ్ స్టాఫ్ శ్రీలంక విమానం [illegible] రాణం 'పుష్పక్' జెట్ విమానం [illegible] విమానం శ్రీలంకా [illegible]

భోపాల్‌లో విద్యార్థుల ఆందోళన: పోలీసుల చే బాష్పవాయు ప్రయోగం

భోపాల్, జనవరి 8:

భోపాల్ యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన ఎందర్చిన పోలీసులు నేడు బాష్పవాయు ప్రయోగం చేశారు

విద్యార్థులు నేడు రెండు వర్యాయాలు అసెంబ్లీ భవనాల ఆవరణలో ప్రవేశించి రాళ్లు రువ్వారు. సచివాలయం కిటికీలు అద్దాలు రాళ్ల దెబ్బలకు పగిలాయి. మరి కొంతమంది మంత్రుల కార్యాలయాల గదుల తలుపులకుకూడా రాళ్ల దెబ్బలు తగిలాయి. అసెంబ్లీ ఆవరణ అంతా రాళ్లతో నిండి పోయింది.

విద్యార్థులు తమ రెండవ రోజు ఆందోళనలో పలువిధాల బస్సులకు నిప్పు పెట్టే ప్రయత్నం చేయగా పోలీసులు ప్రయత్నాన్ని నిలువరించారు. నగరంలో పలుచోట్ల రాళ్ల రువ్వబడినాయి.

ముఖ్యమంత్రి ప్రకటన

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామాచరణ్ శుక్ల నేడు విధాన సభలో భోపాల్‌లో విశ్వవిద్యాలయం స్థాపనపై నిర్ణయం తీసుకోవడమైన పరిశీలన సంఘాన్ని తమ నివేదిక ఈ సభాకాలంలోగా సమర్పించవలసిందిగా కోరుతున్నట్లు ప్రకటించారు.

[illegible] భోపాల్ యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన నెలరోజులుగా సాగుతూ భోపాల్‌లో యూనివర్సిటీ స్థాపన విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వంకూడా వాగ్దానమిస్తున్నదని అన్నారు.

భోపాల్‌లో బంద్ అమలు

భోపాల్‌లో యూనివర్సిటీ స్థాపనకు పోరుతూ విద్యార్థులు ఆందోళన రెండవ రోజు కొనసాగించారు. రెండవ రోజు 'భోపాల్ బంద్'కు వీరు పిలుపు ఇచ్చారు.

నగరంలోని సిటీ బస్సులు, టాక్సీ సర్వీసులు పిలుపు వలయబడ్డది. అనేక షాపులు బంద్ చేశారు.

నగరంలోని 5 కళాశాలలకు చెందిన విద్యార్థులు 18 వేల మందితరగతులకు హాజరు కాలేదు. సినిమాలుకూడా రద్దయినాయి.

—:—

జైపూర్, జనవరి 8: రాజస్థాన్‌లోని గంగాపూర్ జిల్లాలోని సంగారియా వద్ద నిన్న పోలీసు కాల్పుల్లో ఇద్దరుల సంఖ్య అయిదుకు పెరిగింది. నిన్న ఇరువురు అక్కడికక్కడే కాల్పులలో మరణించారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో మరణించారు.

వాయిదాలలో ట్రాన్సిస్టరు

సుపంచ ఖ్యాతిగాంచిన
జేషనల్ - 70
3 బాండ్, ఆల్ వేవర్లు
పోర్టబుల్ (బ్యాటరీ, గ్యారంటీతో రెండికి రు 10/- వాయిదాల పాలంపై చదవ పెట్టడం, స్టాక్ కొరకు వెంటనే వ్రాయగలరు.
TELE CENTRE (E) P. B. 1484 DELHI

రిజిస్ట్రేషన్

గ్రీటింగ్ కార్డులు—పేర్లు—పేటెంట్లు—డిజైనులు—కథలు—పాటలు, వీటి కన్నింటికీ రిజిస్ట్రేషన్ కొరకు ఆల్ ఇండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ పొందుటకు మాతో సంప్రదించండి. వివరములు ఉచితముగా తెలుపబడును.
L. R. SWAMI, Teynampet, Madras—18. ఫోన్: 443629.

నోటీసు

వడ్లపూడి సాహెబ్ S/O వడ్లపూడి సాహెబ్, జంగాలపల్లి, జమ్ములమడుగు తాలూకా వాస్తవ్యుడైన వ్యక్తి మనస్థితి సరిగా లేక సుమారు నెల క్రిందట భార్య 6 మంది పిల్లలను వదలివేసి ఇల్లు విడిచి వెళ్ళిపోయినాడు. ఇంతవరకు అతని జాడ తెలుపలేదు. ఎవరికైన అగుపించిన అతని అవసాకి తెలియజేయు ప్రార్థన. మరియు వదరు వ్యక్తిచే ఆస్తిపాస్తుల విక్రయము గాని ప్రాంసరీ నోటుగాని చెల్లనేరవనియు ముందుమూలముగా తెలియజేయడమైనది.
ఇట్లు
వడ్లపూడి శేషయ్య
జంగాలపల్లి,
జమ్ములమడుగుతాలూకా, కడపజిల్లా.

తిరుమల తిరుపతి దేవస్థానములు

ప్రకటన

టి.టి.డి. బోర్డు ఆఫ్ ట్రస్టీస్ నెం. 37, వెంకటనారాయణ రోడ్, టి. నగర్, మద్రాసునందున్న భవనమును శ్రీమతి శాంతా కాస్త్రి మరియు ఆమె కుమారులనుండి కొనుగోలు చేసి, టి.టి.డి. ఇన్ఫర్మేషన్ సెంటర్ నిర్వహణ చేయుదలచి యున్నారు. ఇందు విషయమై ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు గాని అభ్యంతరములు, వదరు విషయమును తేదీ 15—1—1970న గాని లేక అంతకు ముందుగాని ఈ క్రింది సంతకములుగల వారికి తెలుపవలసినదిగా కోరుచున్నది.
(సం.) ఎం. చంద్రమౌళిరెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

ప్రకటన

యోధిడ జిజిరావు అని పిలువబడే నేను [illegible] అక్షరాలు అక్షరాలో నాకు గల మేడ కొట్టులో [illegible] రావా క్లాత్ స్టోర్సు)"లో నాకు గల [illegible] ఒక సంవత్సరము [illegible] కొనియున్నాను, 28—12—69 తేదీ నా పార్టనర్ షిప్ రద్దు దస్తావేజులూ [illegible] చేయించుకున్నాను. వదరు సాలు [illegible] క్లాత్ స్టోర్సును శ్రీ సత్యనారాయణ [illegible] గా మార్చుకొని గతంలో నా [illegible] అయిన శ్రీ కేదారు నరసింహారావు [illegible] స్వంత బాధ్యతపై వ్యాపారము చేసుకొనుచున్నాడు. కాన శ్రీ సాలు రావా క్లాత్ స్టోర్సుయొక్క ఇచ్చువుకొను లావాదేవీలకు గాని శ్రీ సత్యనారాయణ పిల్కో పేపర్ తోగాని నాకు యెట్టి సంబంధం లేదని ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమైనది.
తేదీలు, 1—1—70 యోధిడ వంచనుకి ఆంజనేయ కుమార్ వెంకటనరసింహస్వామి

పంచాయితీసమితి, చింతపల్లి

టెండరు నోటీసు

R. O. No. 1764/69. Dt. 30-12-69

చింతపల్లి పంచాయితీ సమితికి వెల్లూరు జాతి గొర్రెలను సరఫరా చేయుటకు సీలు చేసిన టెండర్లను కోరబడుచున్నవి. మొత్తము రూ. 2000 ల వరకు ఖరీదుగల గొర్రెల సరఫరా కావలయును. చింతపల్లి పంచాయితీ సమితి ఆఫీసులో బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరువారిచే 27—1—70న తేది సా. 3 గం. వరకు టెండర్లు తీసుకొనబడి అదేరోజున 4 గంటలకు వారిచే తెరువబడును. టెండరుతో దరావత్తుగా రూ. 100 చింతపల్లి పంచాయితీసమితి విధికి చింతపల్లి పబ్లిక్ ట్రెజరీలో చెల్లించిన చలానాను జతపరచి పంపవలయును. టెండరు షెడ్యూలు చింతపల్లి పబ్లిక్ ట్రెజరీలో రూ. 3 సమితి నిధికి జమకట్టి వదరు చలానను ఆఫీసునకు దాఖలు చేసి పొందవచ్చును. దరావత్తులేని టెండర్లు నిరాకరించబడును. వదరు టెండర్లు షెడ్యూలు నిబంధనకు లోబడి టెండర్లు దాఖలు చేయవలయును. టెండరు షెడ్యూలు ప్రకారము దరఖాస్తులు నింపి పంపవలెను.
ఎట్టి కారణము చూపెట్టకుండానే చింతపల్లి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసువారికి ఏ టెండరునుగాని లేక అన్ని టెండర్లను గాని తిరస్కరించుటకు అధికారము కలదు. అన్ని విషయములలో బ్లాకు డెవలప్‌మెంటుఆఫీసరు వారిదే తుది నిర్ణయము.
(సం.) ఆర్. దానయ్య,
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్.
చింతపల్లి.

తమిళనాడు రాఫిల్ స్కీము

తేదీ 28—12—69 గల ఆంధ్రపత్రిక యందు ప్రకటించబడిన XV డ్రా పలితములందు ఈ క్రింది నంబరు గమనించి గోరడమైనది.

గ్రూప్	బహుమతి స్వభావము	ప్రకటించబడిన నెంబరు	బహుమతి పొందిన సరియైన నెంబరు
DN	II	898220	898228

డైరెక్టర్ ఆఫ్ తమిళనాడు రాఫిల్

కాంగ్రెసుప్రభుత్వాలున్న రాష్ట్రాల పట్టి వెనుకప్రభుత్వాలివక్రాపైఖరి

నిజలింగప్ప విమర్శ: శ్రీమతి గాంధి తొలగితే కొత్త పార్టి పతనం

తెనాలి, జనవరి 8

ఉత్తరప్రదేశ్, బీహార్, మైసూరు రాష్ట్రాలవల్ల కేంద్రం "నివక్షి" చూపుతున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడి ఆరోపించారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రపతి ఎన్నికలో ప్రధాని బలపర్చిన అభ్యర్థి నుద్దేశించి యువ్వడమే ఈ రాష్ట్రాలు చేసిన ఏకైక పాప మని ఆయన అన్నారు.

వివక్షకు సంబంధించిన వదరార్థాలు చెప్పవలసినదని అడగ్గా, ఉత్తరప్రదేశ్‌లో శ్రీ గుప్తా ప్రభుత్వాన్ని పడగొట్టడానికి, బీహార్‌లో శ్రీ మహామాయ మంత్రివర్గం ఏర్పాటు చేయకుండా చేయడానికి జరిగిన యూత్కుక్షి మీకు తెలుసు అని ఆయన జవాబిచ్చారు.

దుర్భిక్ష నివారణ సహాయం గురించి ప్రస్తావిస్తూ, డి. ఎం. కె. మద్రాసు పెట్టడానికినాను తమిళనాడుకు యువ్వడానికి, రాజస్థాన్‌కు యువ్వడానికిఅధికంగా డబ్బు లభ్యమైందని, ఉత్తర ప్రదేశ్‌కు తగ్గినట్టుగా యువ్వబడిందని ఆయన విమర్శించారు. తమిళనాడు, రాజస్థాన్‌లకు డబ్బు లభించటం తమకు సంతోషమే కలిగిస్తున్నదన్నారు

కాని అంతా రాజకీయమైన దుర్భిళతతో జరుగుతున్నదని, కొందరికి సహాయ పడడానికి లేదా కొందరి మద్దతు సంపాదించడానికిఅన్నిపనులూ జరుగుతున్నాయని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు. ప్రభాస్యమ్యంలో ప్రభుత్వం యిలా నడవలని ప్రజలు ఆశించరని ఆయన విమర్శించారు.

కమ్యూనిస్టు పార్టీతో సహా కొన్ని రాజకీయ పక్షాలతో డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ ఢిల్లీలో జరిపిన చర్చలు, ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి జరిగినవనా అని ఒక విలేకరి ప్రశ్నించాడు.

శ్రీ నిజలింగప్ప: అవి తెలియం స్నేహపూర్వకమైన చర్చలు కావచ్చు. వాటిలో అంతర్మర్మాలేమీ లేవు. కేంద్ర మంత్రివర్గాన్ని పడగొట్టడానికి రాజకీయ పక్షాలతో ఒప్పందంచేసికొని పార్లమెంట్‌లో తీర్మానం ప్రతిపాదించి కూడాదానిని పడగొట్టవచ్చు.

ఒక విలేకరి: మీరు ఏది యువ్వదలారు?

శ్రీ నిజలింగప్ప: రెండూ ఒప్పందం, ప్రభుత్వాన్ని పడగొట్టడానికి తీర్మానం కూడా నాకు యిష్టమే.

ఒక విలేకరి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి మీకిప్పుడు స్థానాలు చిక్కాయని మీరు అనుకుంటున్నారా?

శ్రీ నిజలింగప్ప: అలాగే అనుకోవాలి. ఎందుకంటే, కేంద్రం పని చేస్తున్న తీరు, ముఖ్యంగా ఆకాశవాణి దుర్వినియోగం పట్ల అసంతృప్తుల సంఖ్య పెరిగిపోతున్నది. ఆకాశవాణి ఎవరో ఒక వ్యక్తికోసం లేదా ఒక వర్గం కోసం ఉద్దేశించబడిన దానిలా కనిపిస్తున్నది.

బొంబాయిలో జరిగిన కొత్త కాంగ్రెస్ సభను గురించి మీరేమనుకుంటున్నారన్న ప్రశ్నను ఆయన పక్కకు పెట్టి వేశారు. అయితే కొద్ది సేపు అగి మాట్లాడుతూ, అదంతా ఒక పెద్ద హాస్యాస్పదంగా పరిణమించిందని ఆయన పేర్కొన్నారు. ఇదివరలో జరిగిన కాంగ్రెస్ సభలో చేసిన తీర్మానాలను లేదా కాంగ్రెస్ దశసూత్ర కార్యక్రమం గల తీర్మానాలను పునరుద్ధాటించటం మాత్రమే వారు చేశారని శ్రీ నిజలింగప్ప అన్నారు.

కాంగ్రెస్‌నుంచి బయటికి వెళ్ళినవ్యక్తులు ఈ ప్రదర్శన బొంబాయి సభ జరిపే బదులు, తేలికగా మరొక పార్టీ పెట్టుకొని నిలువవచ్చని ఆయన చెప్పారు.

కొత్త కాంగ్రెస్‌లో మంచిని చూడడానికి విరాకరిస్తున్నారా అని ప్రశ్నించగా, కాంగ్రెసుతీర్మానాలను వారుఅనులువరచనివ్వండి అలా చేస్తే నేను సంతోషిస్తాను అని శ్రీ నిజలింగప్ప జవాబిచ్చారు.

మరి కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ, కొత్త కాంగ్రెస్ ఒక వ్యక్తి ప్రధానమంత్రి చుట్టూ పరిభ్రమిస్తున్నదని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు. ఆ ఒక్క వ్యక్తిని తొలగించితే, ఒక్కరోజులో అంతా కుప్పకూలి పోతుందని ఆయన చెప్పారు. తమ పార్టీ విషయంలో అలా కాదని తమలో ఎవరైనా బయటికి పోయినా పార్టీ కొనసాగుతుందని ఆయన అన్నారు.

———:o:———

పార్లమెంటు సభ్యుని నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, జనవరి 8: హర్యానాకు చండిగఢ్ ఇవ్వడం ద్వారా హర్యానాకు న్యాయం చేకూర్చడానికిగాను ప్రజల అంతరాత్మ ప్రేరేపించే లక్ష్యంతో పార్లమెంటు సభ్యుడు చౌధురిరణబీర్‌సింగ్ నిన్న ఉదయం నాల్గు రోజుల నిరాహారదీక్ష ప్రారంభించారు.

జోడెద్దుల గుర్తుకై కాంగ్రెస్ దరఖాస్తు చేయదు

సాది అలీ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 8: 'కాడిగట్టిన జోడెద్దుల' చిహ్నం యువ్వబడిన 'పాత పార్టీ నాదే' తమపార్టీ వుండిపోయిందన్న తమ పార్టీ వాదనదృష్ట్యా ఆ చిహ్నాన్ని తమకు యువ్వవలసిందని తమ పార్టీ ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేయబోవడం లేదని, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీ నిన్నక్కడ చెప్పారు.

ఎ. ఐ. సి. సి. ప్రచురించదలచిన రాజకీయ వారపత్రికను నిర్వహించడానికి విడిగా సంపాదక సిబ్బంది వుంటుందని ఆయన తెలిపారు. ఈ పత్రికలోవార్తలు, వ్యాఖ్యలు కూడా వుంటాయని, మారుతున్న రాజకీయ పరిస్థితిని, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపట్ల కార్యకర్తలకు స్పష్టమైన అవగాహన నవుకూరేందుకు యీపత్రిక ఉద్దేశించబడిందని ఆయన వివరించారు.

ఈ నెల 20 నుంచి 30 వరకు పార్టీలో సభ్యుల చేరనకు తీవ్రమైన ఉద్యమంసాగించవలసిందని కోరుతూ, తాను అన్ని పి.సి.సి.లకు లెటర్‌హెడ్ సంఘాలకు సర్క్యులర్ పంపామని శ్రీ సాదిక్ అలీ చెప్పడించారు.

బొంబాయి, జనవరి 8: తాము కేంద్ర మంత్రివర్గంలో చేరే అవకాశం ఉన్నట్లు నిన్న బొంబాయిలోని కన్ని పత్రికలలో వెలువడిన వార్తలను మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వి. పి. నాయక్ ఖండించారు.

పోలీసులుగాలిస్తున్న నక్సలైట్ పటివేత

శ్రీకాకుళం జిల్లాలో జరిగిన సంఘర్షణలో

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 8: శ్రీకాకుళం జిల్లాపార్వతీపురంసబ్‌డివిజన్‌లోని కన్నబలసు వద్దనున్న ఉదయం ఒకనక్సలైట్‌ను పోలీసులు ఎదుర్కొనినప్పుడు జరిగిన సంఘర్షణలో ఈనెల 6న పోలీసులు గాలిస్తున్నారు.

పోలీసులు అడవులలో గాలిస్తుండగా నక్సలైట్లు కాల్పులు జరిపారు. పోలీసులు ఆత్మరక్షణకోసం తిరిగి కాల్పులను జరిపారు. ఈ కాల్పులలో ఉభయ పక్షాలలో ఎవరూ చనిపోలేదు. ఒక నక్సలైట్‌ను పోలీసులు అరెస్టుచేసి, మూడు ఎం. ఎల్. తుపాకులను రెండు బళ్లెంలను, పేలుడు పదార్థాన్ని స్వాధీనపరచుకున్నారు.

అంతర్వర్గ సమైక్యత ద్వారా దుర్బలవర్గాలకు నాయకత్వం

వెనకబడ్డ వర్గాల అభివృద్ధిపై తెనాలి సదస్సులో శ్రీ అయ్యప్పన్ ఉద్బోధ

ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి

తెనాలి, జనవరి 8: వెనుకబడి అణగద్రొక్కబడ్డ బలహీనమైన జాతులలో సమర్థవంతమైన నాయకత్వం రావాలంటేఇమ్మాల్డ్ కులాలు, తరగతులవారిలో అంతర్వర్గసమైక్యతను దృఢంగా స్థాపించాలి అని పేర్కొన్నారు. కళాశాలలో జరిగిన దుర్బలవర్గం విషయంలో ప్రభుత్వ విధానానికి ప్రభుత్వ ప్రణాళికలు సంబంధించిన అనేక సూత్రాలపై నిర్ణయాలు చేయబడ్డ సదస్సును ప్రారంభిస్తూ కేరళవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా: ఎ. అయ్యప్పన్ ఉద్బోధించారు. దురదృష్టవశాత్తు దుర్బల వర్గాలలో యీవాడు అటువంటి సమస్యలు లేవని అటువంటి సమైక్యత సాధించబడిన వాడు వారిని అణచగలశక్తి మరొకటి వుండదు అనిస్పష్టం చేశారు.

ఈ సదస్సులో కేరళలో వెనుకబడ్డజాతి ఇషాన్ ఉద్ధరణకు శ్రీ నారాయణగురు చేసిన కృషిని ఆయన ప్రస్తుతించారు. హిందూమతంలో అంతర్వర్గీకులు సౌహార్దనుచాలా తక్కువఅని క్రైస్తవులోనూ ముస్లింలలోనూ కొంత ఎక్కువగా కనిపిస్తుందన్నారు. అమెరికాలో నీగ్రోలపట్ల ప్రదర్శించబడుతున్న జాతివివక్షత అహంకార లక్షణాలు భారతదేశంలో హిందూ సమాజంలో హరిజనులపట్ల చూపబడుతున్న వైఖరిని పోలిస్తే హిందూ సమాజంలో పరిస్థితి అతిఘోరంగా వుందని విశదం చేశారు.

అయితే కేరళలోని స్వామిఆనందతీర్థ వంటివారు కాని మహాత్మాగాంధి ఠక్కర్‌బాబా వంటి హరిజనసేవకు జీవితాలు అంకితంచేసిన మహనీయులు కి రుదుర్లకపోలేదన్నారు. ఏదైనా డా: అంబేద్కర్‌వంటి నాయకుడు యీ వర్గాల చైతన్యాన్ని జాతిరక్షణ ప్రబోధానికి అనూహ్యమైన పేరుచేసినందుకు ప్రయత్నోపార్జనమన్నారు.

నిజమైన ఆత్మపుద్ధి శాశ్వతస్థాయిలో సాధించుకోడానికి యీ వర్గాలవారు తమకాళ్ళ మీద నిలుచొని స్వశక్తి సాధించుకోటంతప్ప గత్యంతరం లేదన్నారు.

కళాశాలవ్యవస్థాపక ప్రిన్సిపాల్ శ్రీ రాగ్లాండ్ అధ్యక్షతన నిర్వహించబడిన యీ సదస్సు శ్రీ టి. ఆర్. జయదేవ్ ప్రార్థన గీతాలతో ప్రారంభమయింది. అధ్యక్షత వహించవలసిన శ్రీ దామోదరం సంజీవయ్య చివరిరోజు సభకు హాజరుకాగలమని తెలియజేసినట్లు ప్రకటించబడింది. శ్రీ ఇ. లక్ష్మీనాథరావు కళాశాల ప్రిన్సిపాల్ యీ సదస్సుఆశయాన్ని అందులో పాల్గొన్న ప్రముఖులను పరిచయం చేశారు.

సదస్సు నిర్వాహకులు కళాశాల పాలకవర్గ కార్యదర్శి శ్రీనివాసనీ వెంకట్రావు స్వాగత వచనం చేస్తూ రెండు దశాబ్దాలక్రితం రచించబడ్డ మన రాజ్యాంగంలో కులరహితుల వర్గరహిత సమాజాన్ని సాధించాలని, రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయం సభ్యులకు లభించగలదని నిర్దేశించబడినా యింతవరకు అవి ఆశయాలుగానే నిలిచిపోయాయని, యీ విషయంలో జరుగుతున్న చర్యలన్నీ సాంఘిక అసమానత్వమో, ఆర్థిక అసమానత్వమో యీ వ్యత్యాసాలకుఅన్నిటికికారణంఅని పేర్కొనబడుతోందని కాని యిటీవల శ్రీమతి ఇందిరా గాంధి కేవలం ఆర్థిక సమానత్వం సాధించబడ్డ సాంఘిక న్యాయంకోసం పోరాటం సాగకపోతే ఆర్థిక సమానత్వం ప్రయోజనరహితమని, అర్థరహితముకాగలదని స్పష్టం చేశారని వివరం చేశారు.

అగ్రకులంవారికి తక్కువ కులంవారికి వివాహంజరిగితే వారిపిల్లలకు ఉద్యోగాలు యివ్వటంలో ప్రాధాన్యతయివ్వడం ప్రోత్సాహపద్ధతులు ప్రదర్శించబడ్డాయి.

కళాశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ పి వేలాయుధ సీరారామయ్య ప్రసంగిస్తూ, కళాశాల స్థాపించి కొద్దికాలమే అయినా ఇతర కళాశాలలేని విధంగా సాధించిన భారీస్థాయిలో యీ కళాశాల యీ సదస్సుకు విశ్వవిద్యాలయం గ్రాంటు సంఘంవారికి తమ కృతజ్ఞత ప్రకటించారు.

సదస్సు అధ్యక్షులు శ్రీ రాగ్లాండ్ ప్రసంగిస్తూ యీ సదస్సును పరిచ ర్చించటానికి యీ వెనుకబడ్డ వర్గాలను బాగా విద్యావంతులనుగా, చైతన్యవంతులనుగా, బుద్ధిబలం గలవారిగా చేయటం ఒక్కటే మార్గం అన్నారు. పేదరికాన్ని పోగొట్టాలని అంటారేకాని దాన్ని రూపుమాపాలని ప్రయత్నించటంవల్ల అంతగా ప్రయోజనం వుండదన్నారు. అందువల్ల క్రైస్తవమత ప్రచారకులు యీ వర్గాలలో విద్యావ్యాప్తికి పెద్దపీట వేయటం చేయటాన్ని కృషి చేస్తున్నారన్నారు.

ఇందిరాప్రభుత్వంలో కమ్యూనిస్టు పార్టీ చేరగలదు

నిజలింగప్ప జోస్యం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 8: కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కాంగ్రెసుతో పొత్తు కలిసి కనీసం కాలం తర్వాత కేంద్రంలోఇందిరా గాంధి ప్రభుత్వంలో చేరగలదని లోక్‌సభ మాజీ సభాపతి శ్రీ ఎస్. నంజీవరెడ్డి నిన్న జోస్యం పలికారు. విలేకరులతో టా మాట్లాడుతూ, శ్రీ నంజీవరెడ్డి పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికల ఆవశ్యకతపై, కొత్త కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టి గుప్పిటలోకి పోగలదని అన్నారు.

పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీడి ఎం. కె. ల మద్దతును కోరుతున్న శ్రీమతి ఇందిరాగాంధి, అనేక అంశాలపై వారి అభిప్రాయాలను జవదాట జాలరని ఆయన చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే చేసిన వెచ్చరికను ఈసందర్భంలో ఉదాహరించారు. ప్రధానమంత్రి కాంగ్రెసులో ఐక్యతకు ప్రయత్నం చెయరాదనీ అలా చేస్తే తమ పార్టీ శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకోగలదనీ శ్రీ డాంగే హెచ్చరించారు. అని పేర్కొని, చివరకు కమ్యూనిస్టులు కాంగ్రెసును చీలగొట్టటంలో సఫలీకృతులైనారని అన్నారు.

సోషలిస్టు కార్యక్రమాల అమలుకు వీలుగా రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల అధ్యాయం నుంచి, ఆస్తి హక్కును తొలగించుటకు రాజ్యాంగం సవరించాలని కొత్తకాంగ్రెసులోని ఒక వర్గం చేసే ఎదబ్బ ప్రస్తావించి, రాజ్యాంగం ముట్టుకోకూడదని దశ సూత్ర ఆర్థికకార్యక్రమాన్ని కాంగ్రెసు అమలు చేయగలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెసులో ద్వంద్వ సంబంధిన్నైన విభేదాలు ఏవీ లేవని అహమ్మదాబాద్, బొంబాయి మహానగరాలలో నెల్లడయిందని, దశసూత్ర ఆర్థిక కార్యక్రమానికి మించి బొంబాయి సమావేశం ఏ కార్యక్రమం రూపొందించినట్టు తాము భావించటం లేదని, అన్నారు.

అభ్యుదయ ఆర్థిక విధానాలు అమలు జరుగుటకు వ్యవస్థీకృత నెహ్రూకు కాంగ్రెస్ వాదులు అడ్డుతగిలారని కొందరు కొత్త కాంగ్రెసు నాయకులు చేసిన ప్రకటనలు ప్రస్తావించి, పార్టీలోను ప్రజలకు కూడా ఎదురులేని నాయకులుగా వర్ధిల్లిన శ్రీ నెహ్రూకు లుట్టి ప్రకటనలు అవమానం ఆపాదించినట్లు అవుతుందని అన్నారు.

దశ సూత్ర కార్యక్రమం అమలులో శ్రీమతి గాంధి ప్రభుత్వానికి తమ పార్టీ మద్దతునిస్తుందని ఆయన అన్నారు. ఏడో 6 నెలల్లోగా శ్రీమతి గాంధి ప్రభుత్వం ఏమి సాధించగలదో దేశం యావత్తు జాగ్రత్తగా పరికించగలదని ఆయన అన్నారు.

———:o:———

స్వతంత్ర జనసంఘ విలీనం అసాధ్యం

రంగా స్పష్టీకరణ

షిమోగా, జనవరి 8: స్వతంత్ర పార్టీ—జనసంఘం విలీనమన్యే ఆలోచనలేదని పార్లమెంటు స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా మొన్న ఇక్కడ చెప్పారు. అయితే కనిన కార్యక్రమం ప్రాతిపదికగా ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కుదరగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కమ్యూనిస్టులతోసంబంధాలు తెంచుకుంటేనే తమ పార్టీ కొత్త కాంగ్రెసుతో సంబంధాలు పెట్టుకుంటుందని కూడా ఆయన మొన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెల్పారు.

శ్రీ గిరికి కొలంబోలో ఘనంగా స్వాగత సన్నాహాలు

సింహళంలో ఐదు రోజుల పర్యటనకు రాష్ట్రపతి రాక

కొలంబో, జనవరి 8: రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరికి ఘనమైన స్వాగతం యివ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. సింహళంలో ఐదు రోజులపాటు పర్యటించడానికి శ్రీ గిరి నేడు యిక్కడకు వస్తున్నారు.

ఇక్కడి వార్తాపత్రికలు శ్రీ గిరి పదవ తులాపోలను, శ్రీ గిరిపై ప్రత్యేక వ్యాసాలను మొదటి పేజీలో ప్రచురించాయి.

ఇంగ్లీషు దినపత్రిక సన్ శ్రీ గిరికైఒక వ్యాసాన్ని ప్రచురిస్తూ, శ్రీ గిరికిసింహళ రెండవ గృహపతి పేర్కొంది.

శ్రీ గిరి విద్యార్థి దశలో ఉన్నత విద్యాభ్యాసానికి బర్ వెడులా మొట్టమొదటి విదేశీయానంచేసినప్పుడు సింహళంలో కొంతసేపు ఆగారనీ, రాష్ట్రపతిగా ఆయన పర్యటిస్తున్న తొలివిదేశం సింహళమేనని యీ పత్రిక పేర్కొంది. సింహళం స్వాతంత్ర్యాన్ని పొందడానికి ఎనిమిది నెలలముందు, 1947 జూలైలో శ్రీ గిరి ఇక్కడి భారతదేశ తొలి హైకమీషనర్ పదవిని స్వీకరించడంతో తత్వర్యవహారంగా శ్రీ గిరి జీవితం యిక్కడనే ప్రారంభమైందనీ యీ పత్రిక వ్రాసింది.

భారతకార్మిక సంఘాలతో శ్రీ గిరిపేరు ముడిపడిఉన్నదనీ, ఆయన అనుభవంగల పార్లమెంటేరియన్ అనీ యీ వ్యాసంలో పేర్కొన్నారు.

సింహళంలో పర్యటించిన భారత రాష్ట్రపతులలో శ్రీ గిరి రెండవవారు. మొదట 1957లో వ్వర్గీయ రాజేంద్రప్రసాద్‌వచ్చారు. 1968లో సింహళం గవర్నర్ జనరల్ శ్రీ విలియంగోపల్లవ భారతదేశంలో పర్యటించారు. తిరిపె శ్రీ గిరి సింహళం వెడుతున్నారు.

రాష్ట్రపతి బృందంలో ఆయనభార్య, కుమారుడు శ్రీ వి. శంకర్‌గిరి, ఆయనభార్య, కుమారకళత్ర సహోదరుడు శ్రీ జి. కె. సుబ్బారావు, రాష్ట్రపతి కార్యదర్శి డాక్టర్ వాగీశ్వరదేవ్, విదేశ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ విన్సెంట్ జాన్‌పీ, రాష్ట్రపతి సైనిక కార్యదర్శి మేజర్ జనరల్ ఆర్. పి. సింగ్ ప్రధానఅతిథ్యఅధికారి శ్రీ ప్రీతిసింగ్‌ఉంటారు.

శ్రీ గిరి తమ పర్యటనలో సింహళంతాలా ప్రాచీనరాజధానియైన కాండీకి 9వ తేదీన వెడతారు.

11వ తేదీ రాత్రి సింహళంగవర్నర్ జనరల్‌కు శ్రీ గిరి విందు చేస్తారు.

రాష్ట్రపతికి నేటి ఉదయం 10.30 గంటలకు కులనాయకుడి నివాసాశ్రమంలో శ్రీ గొల్లవస్త్రాగతంఇస్తారు. తర్వాత వారిరువురు కలసి గవర్నర్ జనరల్ అధికార నివాసమైన స్ట్రీట్స్‌భవనానికివెడతారు. శ్రీ గిరి గౌరవార్థం నేటిరాత్రి శ్రీ గోవల్లవ విందు చేస్తారు. అంతకుముందు రాష్ట్రపతి దంపతులను సింహళప్రధాని దుడ్లీసేనానాయకే కలిసి కొంటారు.

10వ తేదీన గాంధిశతజయంతిఉత్సవ సందర్భంగా జరిగే బహిరంగ సభలో శ్రీ గిరి మాట్లాడతారు.

———:o:———

ప్రధాని ప్రభృతులపై మధులిమాయే పరువునష్టం దావా

మాంఛీస్టర్, జనవరి 8: గడచిన నవంబర్ ఆరవతేదీన పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయేను లీసెస్టర్‌లో అరెస్టుచేసి, అతర్వాత జైలు కస్టడీలో పెట్టినందుకుగాను 25 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రధాని శ్రీమతిఇందిరాగాంధిపై నవంబరు 7వతేదీ శ్రీ మధులిమాయే దావా వేశారు.

ఇక్కడి సబ్‌జడ్జి కోర్టులో ఈ దావా దాఖలైంది. దానిపై పరిశీలనకు జడ్జి ఈ నెల 15వ తేదీకి వాయిదా వేశారు. ఈ దావా ప్రతివాదులుగా పేర్కొనబడినవారిలో దేశీయాంగమంత్రి శ్రీ చవన్, బిహార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా వున్నారు.

ఆయన అరెస్టు అక్రమమనీ, అధికార రహితంగా జరిగిందనీ, ఆయనకు రాజ్యాంగ బద్ధంగాగలహక్కు, స్వేచ్ఛలకు విరుద్ధమనీ, సుప్రీంకోర్టు తమను విడుదల చేస్తూ తీర్పులో పేర్కొన్నదనీ శ్రీ లిమాయే తమ దరఖాస్తులో తెలియ జేశారు.

———:o:———

రు. 12 వేలు అదృశ్యం

కలకత్తా సాయుధ పోలీసు భవనం నుంచి

కలకత్తా, జనవరి 8: ఇక్కడ సాయుధ పోలీసుప్రధాన కేంద్రం నిర్వాహక భవనంలోని ఒక గదినుంచి నిన్న 12 వేల రూపాయలు నివిత్రంగా అదృశ్యమైనాయి.

సీలువేయబడివున్న ఈ గదిని నిన్న ఉదయం తెరచినప్పుడు, 12 వేల రూపాయలు గల డబ్బుపెట్టె అదృశ్యమైనట్టు కనుగొనబడిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు నిన్న రాత్రి చెప్పారు.

అపరాధ పరిశోధకశాఖ అధికారులు హుటాహుటిన అక్కడికు వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. నిన్న అర్థరాత్రి వరకు అరెస్టు లేమీ జరగలేదు.

యు. పి. లో ప్రధాని పర్యటన ఖర్చుపై సి. బి. గుప్తా వాదం

చంద్రజిత్ యాదవ్ విమర్శ

లక్నో, జనవరి 8: ఉత్తరప్రదేశ్‌లో ప్రధాని జరిపే పర్యటనవలన ఖర్చు గురించి ఇటీ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తా ప్రారంభించిన వివాదం కృతఘ్నులకు చక్కని నిదర్శనమని కేంద్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ చంద్రజిత్‌యాదవ్‌పేర్కొన్నారు.

మధ్యంతర ఎన్నికల సమయంలో ప్రధాని ఉత్తరప్రదేశ్‌లో విస్తృతంగా పర్యటనలు జరిపి ప్రచారం చేసినందువలనే ఆ రాష్ట్రంలో కాంగ్రెసుపార్టికి మెజారిటీలభించిన విషయం ప్రజలు మర్చిపోలేదని శ్రీ యాదవ్ పేర్కొన్నారు.

అప్పుడు తమకు ప్రతి జిల్లా ఉన్నది కాబట్టి ప్రధాని పర్యటనలు అయ్యే ఖర్చు గురించి శ్రీ గుప్తా పట్టించుకొనలేదు. తమ మంత్రివర్గంలో మంత్రుల సంఖ్య పెంచి ప్రజల డబ్బును దుర్వినియోగం చేస్తున్న శ్రీ గుప్తాకు ప్రధాని పర్యటన వలన అయ్యే ఖర్చు గురించి అకస్మాత్తుగా గుర్తుకొచ్చింది అని శ్రీ యాదవ్ విమర్శించారు. శ్రీ గుప్తా చైఖరి కృతఘ్నతకు చక్కని నిదర్శనం అని ఆయన అన్నారు.

వెనుకబడ్డవర్గాల అభివృద్ధికై 7వ తేదీన తెనాలిలో ప్రారంభమైన బహిరంగ సభలో పాల్గొన్న కేరళ విద్య విద్యుదుత్పత్తి మంత్రులు ప్రొఫెసర్ ఎ. అయ్యప్పన్, శ్రీ ఎన్. పి. రాజేంద్రన్, శ్రీ పి. పీతాంబరయ్య, శ్రీ ఎన్ వెంకటరావు

రాజధానిలో గాంధీదర్శన్ రైలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: గాంధీజన్మదినమైన రేపు ఈ రైలుకు సాయంత్రం గవర్నర్ శ్రీ అనంతశయనం అయంగార్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రారంభోత్సవం తిరుమలగిరిలోని కేంద్రీయ పరిశ్రమల శిక్షణ సంస్థలో జరిగింది. తర్వాత సాయంత్రం ఆరున్నర గంటలకు ఈ రైలు తొలి ప్రయాణం ప్రారంభించింది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రులు శ్రీయుతులు కాసాని వెంకటరత్నం, కె. వి. నరసింహారావు, విజయభాస్కరరెడ్డి, వెంగళరావులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్ రావు, మర్రి చెన్నారెడ్డి, ఎన్. టి. రామారావులు కూడా ఈ రైలు ప్రారంభోత్సవానికి హాజరవుతున్నారు.

భూసంస్కరణల అవశ్యకత

వర్ధమాన దేశాలలో అధికమైనదని సమితి నివేదికలో ఉథాంట్ వివరణ

న్యూయార్క్, జనవరి 8:

వర్ధమాన దేశాలు భూసంస్కరణలను సత్వరం అమలుపరచకపోతే వ్యవసాయ స్థిరత్వం ద్వారా కలిగిన ఫలితాలవల్ల నష్టి ప్రయోజనం వుండదని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ హెచ్చరించారు.

సమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాల ఉప సంఘానికి భూసంస్కరణల ప్రాముఖ్యపై సమర్పించిన నివేదికలో ఉథాంట్ పై విధంగా పేర్కొన్నారు. ఈశుక్రవారం న్యూయార్కులో జరిగిన సమావేశం జరుపనున్నారు.

ఉథాంట్ ఈ నెల ఆరంభపు నేడీ సంవత్సర నివేదికను సమితి అధికార పత్రంగా విడుదల చేశారు.

బడుగు దేశాలలో సాంకేతిక అభివృద్ధి ద్వారా వ్యవసాయరంగం అభివృద్ధి చెందినది. దీన్నే 'వ్యవసాయ విప్లవం' అంటున్నారు. బడుగు దేశాలలో ఇటీవల సంభవించిన పరిణామాలలో ఇది ముఖ్యమైనది.

ఒక వేళ వ్యవసాయోత్పత్తుల గురించి కొంతమంది అతిశయోక్తులతో అంచనా వేసినప్పటికీ బడుగు దేశాలలో వ్యవసాయోత్పత్తులను త్వరలోనే పెంపొందించే అవకాశాలు కలవనడంలో సందేహం లేదని అన్నారు.

ఎరువులు, క్రిమిసంహారక పదార్థాలు, నీటిపారుదల సౌకర్యాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు వినియోగించడం ద్వారా అధికోత్పత్తి కృషి జరుగుతున్నదని, ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్‌లలో ఇతోధిక సత్ఫలితాలు వచ్చినవి. అవి సిరియా, శ్రీలంక, ఇండోనేషియా, మలేషియా, టర్కీలలో అధికోత్పత్తి కార్యక్రమాలు పురోగమిస్తున్నవి.

ఆసియాలో అధికోత్పత్తి కార్యక్రమాలు భారత్‌లో మంచి ఫలితాలు ఇచ్చినవి. భారత్‌లో 1967—68 తో 77 లక్షల టన్నుల అహారధాన్యాలు ఉత్పత్తి అయినవి.

వ్యవసాయ విప్లవం వల్ల అనేక సాంఘిక సమస్యలు ఉత్పన్నమైనవని ఉథాంట్ అన్నారు. ఉత్పత్తి పలితాలు సక్రమంగా పంచితే జరుగకపోవడమే ఈ సమస్యలు ఉత్పన్నమౌతాయని ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయం విప్లవం పలితంగా బడుగు దేశాలలో వాణిజ్యపు పంటలు విస్తృతమయ్యే అవకాశం ఏర్పడినదని తన నివేదికలో పేర్కొన్నారు.

వ్యవసాయ విప్లవం ఫలితంగా బడుగు దేశాలలో వాణిజ్యపు పంటలు విస్తృతమయ్యే అవకాశం ఏర్పడినదని తన నివేదికలో పేర్కొన్నారు.

వ్యవసాయ విప్లవం ఫలితంగా బడుగు దేశాలలో వాణిజ్యపు పంటలు విస్తృతమయ్యే అవకాశం ఏర్పడినదని తన నివేదికలో పేర్కొన్నారు.

అసమానతల నివారణకు కృషి

కేంద్ర సహాయమంత్రి వివరణ

హైదరాబాద్, జనవరి 8: అసమానతల [illegible] కృషి చేస్తున్నట్లు కేంద్ర సహాయమంత్రి శ్రీ కుమారమంగళం పేర్కొన్నారు. రాష్ట్రపతి పరిపాలనలో గల ప్రాంతాలను మంత్రి సందర్శించారు.

[illegible] పథకాలు [illegible] మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర సహకారశాఖామంత్రి శ్రీ అక్కిరాజు రామకోటేశ్వరరావు కేంద్రమంత్రి వెంట వచ్చారు.

సుదాంకరోవా హైదరాబాద్ [illegible]

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: రష్యాకు చెందిన మ్యూజియం వ్యవహారాల విపణిరాలు మదాం సైనాస్కోవా నిన్న సాయంత్రం మద్రాసు మీదుగా ఇక్కడకు వచ్చారు. ఆమె సాలార్‌జంగ్ మ్యూజియం, నాగార్జునకొండలోని బుద్ధిస్ట్ మ్యూజియంలను సందర్శించి, 10వ తేదీన తాష్కెంటు వెడతారు.

అట్లాంటా, జనవరి 8: అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ స్పైరోస్ టి. అగ్న్యూ ఇక్కడకు వచ్చిన సందర్భంలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. పోలీసులు 25 మందిని అరెస్టు చేశారు.

తెనాలి, అమృతలూరు సమితులు కొత్త బడ్జెట్‌లు

ప్రాథమిక విద్యకు హెచ్చు మొత్తాలు

(స్వకీయ విలేఖరి)

తెనాలి, జనవరి 8: తెనాలి పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం శ్రీ ఎం. సత్యనారాయణ అధ్యక్షతన ఇటీవల జరిగింది.

1970—71 బడ్జెట్ అంచనాలను, 1969—70 సవరించబడిన బడ్జెట్‌ను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

1969—70 లో ఆరంభ నిల్వ రూ. 417800 గా వున్నది. 1970—71లో అది రూ. 209750 గా వున్నది. 1969—70 లో ఆదాయం రు. 2084690, 1970—71 లో రూ. 2146800 గా వేశారు.

1969—70 సవరించబడిన బడ్జెట్‌లో కేటాయింపులు ఈ క్రింది విధంగా జరిగాయి. కమ్యూనిటీప్లాన్లు రూ. 33270 స్త్రీ సంక్షేమం రూ. 14800, సాంఘిక సంక్షేమం రూ. 133810, ప్రాథమిక విద్య రూ. 975160, పంచాయతీ భవనాలకు రూ. 52160, వైద్య, ప్రజారోగ్యం రూ. 118510, బుణాలు - రూ. 512650, వ్యవసాయం రూ. 41900, గ్రామీణ నీటి సరఫరా రూ. 6420.

1970—71 బడ్జెట్‌లో నిధి అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ. 2356550 లను కేటాయించారు. ఇందులో ప్రాథమిక విద్యకు రూ. 1004100 లను, బుణాల పంపిణీ కోసం రూ. 363000 లను ప్రతిపాదించారు.

వ్యవసాయం రూ. 43000, సమాజాభివృద్ధి రూ. 196000, వైద్యం, ప్రజారోగ్యం రూ. 120000, కమ్యూనిటీప్లాన్లు రు. 20 వేలు, సాంఘిక సంక్షేమం రూ. 90190.

తుఫాను సహాయంగా జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయడంలో రెవిన్యూ అధికారులు జరిపినట్టుగా ప్రకటిస్తూ శ్రీ వెలేటి విద్యుత్ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

సమితి ప్రాంతంలో మురుగు నీటి పథకాలను చేపట్టి, వేలాగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

పంచాయతీ భవన నిర్మాణం కోసం కృష్ణంగి వారిపాలెం గ్రామస్థుడు శ్రీ వి. వీరారెడ్డి దానం చేసిన 15 సెంట్ల భూమిని సమితి స్వీకరించింది.

అమృతలూరు పంచాయతీ సమితి

గుంటూరు జిల్లా అమృతలూరు పంచాయతి సమితి గత వెలాఖరు వారంలో సర్వసభ్య సమావేశంలో 1969—70 సవరించబడిన బడ్జెట్‌ను 1970—71 బడ్జెట్ అంచనాలను ఆమోదించింది.

సవరించబడిన బడ్జెట్‌లో కేటాయింపులు విద్య రు. 1036000, వ్యవసాయం రూ. 74 వేలు, బుణాలు 2,5000లు ప్రజారోగ్యం 1,32000, కమ్యూనిటీ పథకాలు రు. 1,20000, సాంఘిక సంక్షేమం రూ. 100000, మంచి నీటి సరఫరా రూ 23 వేలు, స్త్రీ సంక్షేమం రూ. 17 వేలు, అభివృద్ధి కార్యకలాపాలు రూ. 20 వేలు, 1970—71 బడ్జెట్, అంచనాలలో కేటాయింపులు విద్య, రూ. 10,41000, వ్యవసాయం రూ. 75 వేలు, బుణాలు రూ. 100000 ప్రజారోగ్యం రూ. 137000, కమ్యూనిటీ పథకాలు రూ. 65 వేలు, సాంఘిక సంక్షేమం రూ. 90 వేలు, మంచి నీటి సరఫరా రు. 10 వేలు, స్త్రీ సంక్షేమం రు. 14 వేలు, అభివృద్ధి కార్యక్రమాలు రూ. 20 వేలు

ప్రతిపాడు పంచాయతీ సమితి

ప్రత్తిపాడు పంచాయతి సమితి 1970—71 బడ్జెటు అంచనాలో రూ. 10.07 లక్షలను ప్రాథమిక విద్యకు కేటాయించారు.

సమితి అధ్యక్షులు శ్రీ గుంటుపల్లి మార్కండేయరావు అధ్యక్షతన సమావేశమైన సమితి సర్వసభ్య సమావేశంలో రూ. 26.62 లక్షలకు 1970.71 బడ్జెట్ అంచనాలు రూ. 24.36 లక్షలకు, 1969—70 సవరించబడిన బడ్జెటు అంచనాలు ఆమోదించారు.

రానున్న ఆర్థిక సంవత్సరంలో సమాజ వికాస కార్యక్రమాలకు రు. 2.12 లక్షలు, ప్రజారోగ్యమునకు రు. 1.19 లక్షలు, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు 73వే ల రూపాయలు, గ్రామీణ నీటి సరఫరాకు 38. వేల రూపాయలు. వ్యవసాయమునకు రూ 20 వేలు. మార్కెటులకు రు. 28 వేలు కేటాయించారు. రు. 4.60 లక్షల వడ్డీ రైతులకు అప్పులుగా ఇవ్వడానికి కేటాయించారు.

సమితి పరిధిలో అమృతలూరు, పిట్టలవానిపాలెం, అమృతలూరు, పిట్టలవానిపాలెం, అమృతలూరు, పిట్టలవానిపాలెం,

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. పుష్య శు॥ విదియ

1970 సం. జనవరి 9 శుక్రవారం

శుక్ర: విదియ: సా. 6.37, శ్రవణం తా. 12.50, వర్జ్యం: తె. 4.25 మొదలు 5.51 వరకు.

1970 సం. జనవరి 10, శనివారం

శని : పుష్యశుద్ధ తదియ : సా. 3.13 ధనిష్ట : రా. 10.17, వర్జ్యం: తె. 4.51' మొదలు 6.19 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరనిరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ సౌమ్యనామ సం॥ పుష్య శుద్ధ విదియ
శుక్రవారం

రాష్ట్రాలు : కేంద్రం

—:o:—

ఇటీవల బెంగుళూరులో కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య ఉండే సంబంధాలను గురించి ఒక మాట ఇచ్చారు. పూర్వంఐతే కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఉంటూ ఉండేవి. కాంగ్రెసులో చీలికవచ్చి, కాంగ్రెసు, కొత్తకాంగ్రెసులు ఏర్పడటంతో ఈ పరిస్థితిలో కొంత మార్పువచ్చింది. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు, మరికొన్ని రాష్ట్రాలలో కొత్త కాంగ్రెసు ప్రభుత్వాలు గూడా ఇప్పుడు సంభవం అయినాయి కేంద్రంలో అధికారంలో కొత్త కాంగ్రెసు ఉన్నందువల్ల, కాంగ్రెసు అధికారంలో ఉన్న రాష్ట్రాల విషయంలో కేంద్రం వైఖరి ఎట్లా ఉంటుంది అన్నది ఇప్పుడు సమస్య అయింది. అటువంటి సమస్యకే శ్రీ చవాన్ తమ సమాధానం అనుకోవచ్చు. అన్ని రాష్ట్రాలను కేంద్రం ఏకవిధంగానే చూస్తుం దన్నారు.

కాని ఇప్పటికే కొంతకాలంగా కాంగ్రెసు రాష్ట్రాలపట్ల కేంద్రం వైఖరిని గురించి తీవ్ర విరోధణలు వినవస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మహీరంగంగానే ఈ ఆరోపణ చేశారు. కొన్ని రాష్ట్రాలపట్ల ఎక్కువ ఔదార్యంతోను, ఉత్తరప్రదేశ్‌పట్ల మరో విధంగాను కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి మొదలైన కొందరు ఇందుకు సమాధానాలు ఇచ్చినా విషయం విషయంగానే ఉండిపోతున్నది. అది విశదం కావడంలేదు. పైగా బొంబాయిలో జరిగిన కొత్త కాంగ్రెసు మహాసభలలో ఉత్తరప్రదేశ్ లో వందదాల పరిశ్రమను జాతీయం చేయాలని తీర్మానించడం జరిగింది. దేశంలో చాలా రాష్ట్రాలలో వందదాల పరిశ్రమఉంది. కొత్త కాంగ్రెసు అధీనంలోఉన్న రాష్ట్రాలలో, ప్రస్తుతం రాష్ట్రపతి పరిపాలన క్రింద ఉన్న బీహార్‌లోకూడా ఆ పరిశ్రమఉంది. అయితే ఆ రాష్ట్రాల విషయం ఎత్తుకోకుండా ఒక్క యు.పి. విషయమే ఎందుకు తీర్మానం చేయవలసి వచ్చింది అన్న ప్రశ్నకు సరియైన సమాధానం ఎక్కడా లభించడంలేదు.

ఇటువంటి పరిణామాలను మాచే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప—కేంద్ర ప్రభుత్వం ఉత్తరప్రదేశ్, గుజరాత్, మైసూరు రాష్ట్రాలపట్ల విశేషణతో వ్యవహరిస్తున్నదని అరోపించారు. అనావృష్టి పరిణామాలను తట్టుకొనడానికి తమిళనాడుకు, రాజస్థాన్‌కు సహాయం చేస్తున్న విధంగా ఉత్తరప్రదేశ్‌కు సహాయం చేయడం లేదని చెప్పారు.

ఇచ్చటప్రశ్న తమిళనాడుకు, రాజస్థాన్‌కు అధికంగా సహాయం చేయడం అన్నదికాదు. ఆ రాష్ట్రాలకు తెప్పకుండా సహాయం చేయవలసిందే. ఆ మాట శ్రీ నిజలింగప్పగూడా అన్నారు. అయితే ఇప్పుడు ఫిర్యాదు ఏమంటే ఈ వ్యవహారం శాస్త్రబద్ధంగా గాక, రాజకీయమైన ఇష్టాయిష్టాల నేపథ్యంలో కొనసాగింపబడుతున్నది—అని. ఇది ఏదో లేలికగా త్రోసివేయవలసిన అరోపణ కాదు.

ఎందుచేతనంటే, ఈ అరోపణలకు ఇంతవరకు అపోహాపోహీ సమాధానాలు వచ్చాయే గాని, ఖచ్చితమైన సమాధానం ఎవరుగాని ఇచ్చిన జాడ కనిపించదు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తున్నామని అంటే సరిపోదు. ఆ చూడటం అనుమానాలకు, రాజకీయాలకు తావు లేకుండా, అరోపణలకు ఆస్కారం లేకుండా చూడవలసిఉంటుంది. అట్లాకాని పక్షంలో రాజ్యాంగ ధర్మమే విపాలపాలై పోతుంది. కేంద్రం బలంగా ఉండటం అవసరం అని భావించే వారిలో గూడా రాష్ట్రాలకు పూర్తి స్వయంపాలనం ఉన్నప్పుడే ఇటువంటి సమస్యలు తలఎత్తవు అన్న భావం ఒకటి ఏర్పడి బలపడిపోతుంది. ఆ రకమైన భావం ఏర్పడటం దేశానికి శ్రేయస్కరమా? ఈ అన్ని విషయాలను ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్నవారు ఆలోచించుకోవాలి.

ఇంతకీ చెప్పవలసిన విషయం ఇది. రాష్ట్రాలకు కేంద్రానికి మధ్య సంబంధాలేమి, రాష్ట్రాలకు కేంద్రంచేసే సహాయం విషయంఏమి, ఏ సందర్భంలోను సైన పేర్కొన్న ఆరోపణకు గురికాగల విధంగా ఉండకూడదు. ముఖ్యంగా రాష్ట్రాలకు సహాయం విషయంలో రాజకీయాలను జొప్పించరాదు అది ప్రశస్త పద్ధతికాదు. పైగా అందువల్ల దేశం యొక్క రాజకీయాలు గూడా విపరీత స్థితిలో పడిపోగలవు.

ఇందిరాగాంధీకి ప్రధాని పదవి

తాము వ్యతిరేకించినట్లు సంజీవరెడ్డి వెల్లడి

హైదరాబాద్, జనవరి 8 : లాల్ బహదూర్ శాస్త్రి అనంతరం శ్రీమతి ఇందిరాగాంధిని ప్రధానమంత్రిని చెయ్యాలని సిండికేట్ తలపెట్టినప్పుడు తాము, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఆ ప్రతిపాదనను ప్రతిఘటించామని శ్రీ సేన్ సిండికెట్ సమావేశంనుంచి నిష్క్రమించారని లోక్‌సభమాజీ సభాపతి శ్రీ ఎస్. నంజీవరెడ్డి విన్న ఇక్కడ చెప్పారు.

కాంగ్రెసు నాయకులను "సిండికెట్" అని వ్యవహరించడాన్ని ప్రస్తావించి, శ్రీ సంజీవరెడ్డి పత్రికా విలేకరుల గోష్ఠిలో ఇలా అన్నారు: "అందుకు మేము సంతోషిస్తున్నాం. మేము హైదరాబాదులో సమావేశమైనప్పుడు కామరాజ పథకాన్ని రూపొందించినప్పుడు ఆ సమావేశానికి శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించారు. మేము తిరుపతిలో సమావేశమైనప్పుడు నెహ్రూ అస్వస్థులుగా ఉన్నారు. అప్పుడు మేమందరం ముఖ్యమంత్రులుగా ఉన్నాం. మాకు కావలసిన పదవులు కూడా ఏమీ లేవు. నెహ్రూ తరువాత ఎవరు అన్న సమస్యను పరిశీలించడానికి మేము సమావేశమయ్యాం. నెహ్రూ దగ్గరకు వెళ్ళి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కాంగ్రెసు అధ్యక్షుణ్ణి చెయ్యమన్నాం. కామరాజ ఆయన శ్రీ కామరాజనే కాంగ్రెసు అధ్యక్షుణ్ణి చెయ్యాలని పట్టుబట్టారు. అప్పుడు మేము శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని మంత్రివర్గంలోకి తీసుకోవలసిందిగా ఆయనకు వచ్చేస్తాం.' అయన చాలా కష్టపడ్డారు. అయన చాలా కష్టపడ్డారు. మా ప్రయత్నం ఫలించింది. ఆ తరువాత ఇందిరాగాంధి ప్రధానమంత్రి అయింది. ఆ తరువాత ఆమె ఎన్నికలలో గెలవడం, ఆమె ప్రధానమంత్రి అవడం జరిగింది.

★ అవి - ఇవి - అన్నీ ★

శివనాథ్ ప్రొడక్షన్స్ చిత్రంలో కాంతారావు, కృష్ణకుమారి

మనుషులు మారాలి శతదినోత్సవం

మనుషులు మారాలి శతదినోత్సవం విజయవాడ, హైదరాబాదులలో 10, 11 తేదీలలో జరుగుతుంది. తారాబలం లేకుండ కూరు రోజులాడిన యీ కథా చిత్రంలో నటించిన 'శారద'కు నటనయాళంలో ఉత్తర భారత నటిగా పూర్వాశి అవార్డు వచ్చింది. తెనుగులో దీనికి సంభాషణలు వ్రాసినది బొల్లిముంత శివరామకృష్ణ, నిర్మాతలు కెమినివారు. దర్శకుడు మధుసూదనరావు. ఈ చలన చిత్రోత్సవాన్ని ఆరుబయలులో నిర్వహించాలనుకుంటున్నట్లు తెలిసింది. సంపత్తిధాములు నవయుగ.

బొల్లిముంత శివరామకృష్ణ

రచయిత బొల్లిముంత శివరామకృష్ణకు జగ్గయ్యపేటలో యిటీవల వచ్చి కార్మిక విద్యార్థి యువజన సంఘాలు అక్కడి సరస్వతి టాకీసులో అభినందన సమ్మానం చేశాయి. శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు శ్రీకాంత్ ప్రగతి సహోదయసంపాదకులు - ఎ. యస్. ఆర్. అంజనేయులు, అడ్డేపల్లి రామమోహనరావులు రచయితను ప్రశంసిస్తూ మాట్లాడారు. రచయిత మళయాళీ చిత్రం నిలబారం కథాబలం కల్గి చిత్రమని తమ కృతజ్ఞతా ప్రసంగంలో పేర్కొన్నారు.

శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ 1920 లో గుంటూరుజిల్లా తెనాలి తాలూకా చదలవాడలో జన్మించారు. ఆయన తండ్రి అక్కయ్య, జాతీయవాది.

16వ ఏటనే 'ఏటి ఒడ్డు' అనే కథ వ్రాశారు. తదనంతరం శ్రీ శివరామకృష్ణ గుంటూరులో ఉపాధ్యాయ వృత్తి స్వీకరించారు.

గుంటూరు జిల్లా ప్రజానాట్య మండలి నిర్వాహకులలో ఒకరుగా పనిచేశారు. "పశ్చాత్తాపం" నవల రచించారు. "అంతరాత్మ అంత్యక్రియలు" "సూక్ష్మంలో మోక్షం" అనే కథా సంపుటాలనూ, రాజకీయ గతిపాఠ్యాంశం. రాజకీయ కురుక్షేత్రం అనే వ్యంగ్య నాటికలను రచించారు. ఈ నాటికలు 1953 ప్రాంతాలలో ఆంధ్ర దేశంలో విశేషంగా ప్రదర్శింపబడినాయి.

1959లో మద్రాసు చేరారు. ఆత్రేయకు సహాయకుడుగా పెక్కు సినిమాలకు సంభాషణలు రచించారు. పిన్నమాట స్వంతంగా "పేరుమీద పెళ్లి" "తిరుపతమ్మ కథ" "విశాల హృదయాలు", "ఆమె ఎవరు" చిత్రాలకు సంభాషణలు వ్రాశారు.

శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ సంభాషణలు రాస్తున్న 'శ్రీదేవి', 'కూడు పంచి అక్కయ్య' చిత్రాలు సైతం త్వరలో విడుదల కాబోతున్నాయి.

చిట్టి చెల్లెలు

శాంత (వాణిశ్రీ) తన అన్న (పద్మశ్రీ ఎన్. టి. రామారావు)కు, భర - (హరనాథ్)కు అన్నంలో ఆవకాయ కలిపి ముద్దలు చేసి పెడుతుంది.

అప్పుడు ముగ్గురికీ తమ చిన్ననాటి రోజులూ తమను పెంచిన తల్లీ జ్ఞాపకానికి వచ్చారు.

ఆమెగూడ యిలాగే అన్నం ముద్దలు చేసి పెట్టేది! ముగ్గురూ కలకాలం కలిసి బ్రతకాలని కోరుకునేది! ఆమె కోరిక నెరవేర్చేందుకన్నట్లుగా ఆ ముగ్గురి ముఖాలలోనూ కనిపిస్తున్నది!

ఈ దృశ్యం పి. వి. ఎం. సమర్పించు మురుగన్ బ్రదర్స్ వారు నిర్మించే "చిట్టిచెల్లెలు" చిత్రంలోనిది!

గుమ్మడి, రేలంగి, పద్మనాభం, రాజశ్రీ, గీతాంజలి, నిర్మల మొదలైన ప్రముఖ నటీనటవర్గం యీ చిత్రంలో పాల్గొంటున్నారు.

వచ్చే ఉగాదికి విడుదల కాబోయే యీ చిత్రానికి దర్శకుడు: ఎం. కృష్ణన్, రచన: డి. వి. నరసరాజు, బి. ఏ., కథ: గుహవాధన్, సంగీతం: ఎస్. రాజేశ్వరరావు, ఛాయాగ్రహణం: తంబు, కళ: ఏ. కె. శేఖర్.

పై దృశ్యం చిత్రీకరించిన రోజున వాణిశ్రీ నిజంగానే ఆవకాయ వెన్నూ కలిపిన అన్నం ముద్దలు దర్శకునికీ, యూనిట్ సభ్యులకూ పంచిపెట్టింది. తెనుగు ఆవకాయను అందరూ రుచిచూచి ఆనందించారు.

'తల్లా? పెళ్లామా?'

మానవ జీవితంలో తల్లీ పెళ్లాము. ఎవరి కెంత ప్రాధాన్యతో నిరూపించడమే యీ చిత్రం యొక్క ఆదర్శం.

రమ ఇద్దరు బిడ్డల్నీ కన్నప్పటికదుపు సంధ్య చెప్పించింది. పెళ్లాంతోటే స్వర్గమనుకొన్న పెద్దకొడుకు పెళ్లికాగానే పేద సంసారాన్ని ముసలితల్లిని - చదివే తమ్ముణ్ణీ - వదలి, పెళ్లాన్ని వెంటబెట్టుకొని - ఉద్యోగం పేరుతో మద్రాసు పోయాడు. రెండవవాడు కష్టపడి బి. ఏ. ప్యాసయ్యాడు. కాలప్రవాహంలో పొంగిన ప్రేమ తరంగం అతన్ని కూడా ముంచివేసింది. 'ఎంతో సంస్కారవంతురాలు - తన తల్లిని సుఖపెడుతుంది - తన్ను తరింప చేస్తుంది' అని ఆశించిన అతని భార్య తారుమారుగా వ్యవహరించింది. తుదకు ఆ తల్లి ఏకాకి అయిపోయింది!

కొడుకులు కాదని వదిలి వెళ్లినా 'నేను న్నాను నాన్నమ్మా' అని పరిహరించే దశలో మనవడు వచ్చి ఆ ఏకాకి ముసలమ్మకు ఆత్మశాంతి కలిగించాడు.

కథ, చిత్రానువాదము, దర్శకత్వం: ఎన్. టి. రామారావు, బి. ఏ., సంభాషణలు: తాపీ ధర్మారావు, సంగీతం: టి. వి. రాజు, నృత్యం: వెంపటి సత్యం, ఛాయాగ్రహణం: జి. సత్యనారాయణ, త్రివిక్రమరావు గారిచే నిర్మించబడిన ఈ చిత్రంలో - బి. హరికృష్ణ, ఎన్. టి. రామారావు, రేలంగి, సి. నాగభూషణం, ముక్కామల, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, శాంతకుమారి, దేవిక, కుమారి చంద్రకళ ప్రముఖపాత్రలు నిర్వహించారు. నృత్యములు - విజయలలిత, జ్యోతిలక్ష్మి.

కొత్త తారలలో పాత నిర్మాతలు

తెనుగు సినిమా సంగతి తెలియదు కానీ మరాఠీగా ఉన్న హిందీ సినిమా రంగంలోకొచ్చినంది మామూలు నటులు యిటీవల కొన్ని చిత్రాలతో పెద్దతారలైపోయారు. జితేంద్ర ఆదివరకు మామూలు నటుడు. 'ఫర్జ్' చిత్రంతో పెద్ద 'స్టార్' అయిపోయాడు. అతనొక్కొక్క చిత్రానికి అడిగే 'డబ్బు'ను చూసి కొందరు నిర్మాతలు జెంజేరెత్తి పోతున్నారుట.

ఆరేళ్లకి ముందు రాజేష్‌ఖన్నా మామూలు నటుడు. ఇప్పుడేమో చాలా పెద్ద మొత్తం అడుగుతున్నాడుట. 'జితేంద్ర పద్ధతి కూడా మారిపోయింది. 'గోల్డ్ మెడల్' చిత్రంలో శారదా పాడుతున్నది. జితేంద్రా నటిస్తున్నాం నేను తల్చుకుంటే "శారదా చెత్తలా పడుకుంది. అబిన్నీ తీసెయ్" అని తీయించి వేయగలనని జితేంద్రా అన్నాడని బొంబాయిలో వదంతి.

"తిల్లా పిల్లామా"లో రామారావు, రేలంగి, ముక్కామల

'69 లో 64 చిత్రాలు: 10 శతదినోత్సవాలు

1969 సంవత్సరంలో 64 చిత్రాలు విడుదలైనాయి. 1968 సంవత్సరంకన్న యీ సంఖ్య ఒక డజను తక్కువ. అయితే యీ ఏడాది శతదినోత్సవాలు బాగా జరిగినాయి.

10 చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. "మనుషులు మారాలి" 69 లో విడుదలై 70 లో శతదినోత్సవం చేసుకుంటున్నది. 69 లో విడుదలై ఆడుతున్న చిత్రాలేవైనా యింకా శతదినోత్సవాలు చేసుకుంటాయేమో చెప్పడం కష్టం.

ఈ ఏడాది శతదినోత్సవాలు: అదృష్టవంతులు నాగేశ్వరరావు వరకట్నాలు రామారావు మూగనోము నాగేశ్వరరావు కథానాయకుడు రామారావు బందిపోటు దొంగలు నాగేశ్వరరావు పవిత్ర కుటుంబం రామారావు ఆత్మీయులు నాగేశ్వరరావు నిండు హృదయాలు రామారావు బుద్ధిమంతుడు నాగేశ్వరరావు మనుషులు మారాలి శారద శోభన్ బాబు

వరకట్నం ప్రాంతీయ స్థాయి రాష్ట్రపతి కట్నం, దేవుడిచ్చిన భర్త, మంచి మిత్రులు, పద్మాలు (కొత్తరాబాదు, గ్రైవర్ నోహాన్, నా పాటంటే పాటే, మూగ నోము, రహస్య పోలీసు, లవ్ యిన్ ఆంధ్ర, సప్తస్వరాలు, కథానాయకుడు, బందిపోటు దొంగలు, భలే అబ్బాయిలు, బంగారు పంజరం, భలేమాష్టారు, బొమ్మలు చెప్పిన కథ, చిరంజీవి, అర్ధరాత్రి, గోవా సి. ఐ. డి. 999, మహాబలుడు, అభిషేక సత్యం, ప్రేమ మనసులు, బలవంతం పెళ్ళి, గండికోట రహస్యం, అమ్మలు అంతస్తులు, టక్కరి దొంగ చక్కచిమక్క, గజదొంగ గంగన్న, విచిత్రకుటుంబం, ఆదర్శకుటుంబం, ముహూర్తబలం, సత్తెకాలపు సత్తెయ్య మామకు తగ్గ కోడలు, జరిగిన కథ, అతి, యులు, కదలడు వదలడు, జగత్ కిలాడీలు, రాజ్య కాంక్ష, పంచకళ్యాణి దొంగల రాణి, ఆదర్శ పెళ్ళిళ్ళు, భలే రంగడు, నిండు హృదయాలు, నాటకాల రాయుడు, రాజసింహ, అన్నదమ్ములు, ప్రేమ కానుక, భలే తమ్ముడు, బుద్ధిమంతుడు, ఉక్కు పిడుగు, కండపిటీ సింహం, మనుషులు మారాలి, ధర్మపత్ని, అగ్గి పిడుగు, సిపాయి చిన్నయ్య, మాతృదేవత, దొంగలదొరలా?, కన్నుల పండుగ, తారాశశాంకం, కర్పూర హారతి, ఏకవీర, గండరగండడు, ప్రతీకారం, బందిపోటు రేపున్న. వీటిలో డబ్బింగ్ చిత్రాలు కొన్ని వున్నాయి.

మహాదేవన్ 10 చిత్రాలకు సంగీతం యివ్వడం విశేషం. కాని టి. వి. రాజు ది అగ్రస్థానం. 11 చిత్రాలున్నాయి. రాజేశ్వరరావు 5, ఘంటసాల 2 మాత్రమే సంగీత దర్శకత్వం వహించారు.

'చిట్టి చెల్లెలు'పూజ సందర్భంగా తీసిన చిత్రం. డైరక్టర్ ఎం. కృష్ణన్, నరసరాజు, ఎం. మురుగన్, రాజశ్రీ, గీతాంజలి, ఎం. కుమారన్ యీ చిత్రంలో గలరు.

దక్షిణాది చిత్రాలు 211

దక్షిణాదిన 69 లో 211 చిత్రాలు నిర్మింపబడినాయి. వీటిలో హిందీ చిత్రాలు 10. గత సంవత్సరం కన్నా యీ సంఖ్య తక్కువ. మద్రాసులో నిర్మింపబడిన విజయడంకా చిత్రాలు: నన్నాఫరిస్తా, భాయీ బహెన్, జీనేకీ రాహ్, జిగ్రీదోస్త్, మాధవి, పైసాయిస్యార్, సస్నేహాసాగర్, పత్రంజ, లారిస్, చాంద్‌పర్ ఏక్ చట్టాయి. తెనుగు వాణిశ్రీ, తమిళంలో 7 చిత్రాలలో అగ్రస్థానం అందుకున్నది. తెనుగులో నటించే జయంతి కన్నడంలో 11 చిత్రాలలో అగ్ర తాంబూలం అందుకున్నది.

ఆస్కార్ అవార్డుల పోటీకిగాను తమిళ చిత్రం ఒకటి ఎన్నుకోబడింది. ఓవి కథా నాయకుడు శివాజీగణేశన్ డ్రైవ మగన్ డ్రైవ ప్రసిద్ధమైన కుమారుడు అనే పేరు గలయీ చిత్రం యీస్మన్‌కలర్‌లో తీయబడింది.. తమిళంలో 13 నాటకాలు స్టేజీ మీద నుంచి తెర మీదకు వెళ్లాయి. తెనుగులో జానపదాలు తతిమ్మా దక్షిణాది భాషలలో కన్నా ఎక్కువ వచ్చాయి. కన్నడంలో సినిమాల ఆధారంగా సినిమాలు తీశారు. మళయాళం చిత్రాలకు అఖిల భారత గుర్తింపు వచ్చింది

రాష్ట్ర ఫిలిం అవార్డులకు ఎంటీలు

ప్రతి ఏడాది లాగే యీ యేడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం తెనుగు ఫీచర్ చిత్రాలకు డాక్యుమెంటరీ చిత్రాలకు, పిల్లల చిత్రాలకు అవార్డులు యివ్వదలుచుకున్నది. 1968 లో నిర్మింపబడిన చిత్రాలనుంచి ఫిబ్రవరి 1 వ తేదీలోగా ఎంట్రీలు కోరబడుతున్నవి. 1968 సంవత్సరంలో దేశంలో ఎక్కడ నిర్మింపబడిన కథా చిత్రమైనా పోటీకి అర్హమైనదే. అయితే డాక్యుమెంటరీలు, పిల్లల చిత్రాలు మాత్రం రాష్ట్రం లోపల నిర్మింపబడినవే అర్హములు.



"అమ్మకోసం"లో గుమ్మడి, అంజలి

శంకర్ జైకిషన్‌లలో శంకర్‌కు గుండెపోటు

ప్రఖ్యాత హిందీ సంగీత దర్శకులు శంకర్ జైకిషన్‌లలోని శంకర్‌కు యీ మధ్య అకస్మాత్తుగా సస్త్రీ చేసింది. గుండె పోటు వచ్చింది. ఆసుపత్రిలో కోలుకొనడం జరిగింది.

శంకర్ 45 సం. లు దాటినప్పటికీ యింకా పంచి ఆరోగ్యం దేహదార్ఢ్యం గల వాడు. బొంబాయి బ్రాబోర్న్ హాస్పిటల్‌లో అతడు ప్రస్తుతం జరిపి2 పంచికోలుకొంటున్నాడు.

ప్రస్తుతం శంకర్ జైకిషన్‌లు మేరానామ్ జోకర్ రెండో భాగానికి పాటలు తయారు చేయుటంలో మునిగి వున్నారు.

కుమార్జీ ప్రొడక్షన్స్

రాజమండ్రిలో శ్రీ కుమార్‌జీ ప్రొడక్షన్స్ అనే నూతన చలన చిత్ర సంస్థకు ప్రఖ్యాత దర్శకులు శ్రీ బి. ఎస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

బళ్లారిలో కొత్తసినిమా: రాజు రావు ప్రారంభోత్సవం

బళ్లారిలో క్రొత్తగా కట్టిన సినిమా హాలు ఒక దానికి ప్రఖ్యాత నటుడు పద్మశ్రీ ఎన్. టి. రామారావు ప్రారంభోత్సవంచేశారు. పట్నాలలోనుంచి పల్లెలలో కూడా సినిమా థియేటర్‌లు వుండటం అవసరమని యీ నటులు అన్నారు. మైసూరు డిప్యూటీ పంచాయితీ మినిస్టర్‌రావు పటేల్ అధ్యక్షత వహించారు. ఎమ్. ఎల్. ఎ. బసప్ప స్వాగతం చెప్పారు. టి. జి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

"ప్యార్ కామాలమ్" చిత్రంలో శశికపూర్, ఆశ పరేఖ్.

పెద్ద తార అయిన బేబీ తబస్సుమ్

హిందీ సినిమాలో బేబీ స్టార్‌గా 1958 ప్రాంతంలో పరిచయమైన బేబీ తబస్సుమ్ 51 చిత్రాలు నటించింది. ఇప్పుడు పెద్దదై పోయింది. గుజరాతీ చిత్రాలలోను కొన్ని హిందీ చిత్రాలలోను వేషాలు వేస్తూ వున్నది. గుజరాతీ చిత్రాలలో అగ్రస్థానానికి వెళ్ళి పోయింది. దానికారణం ఆ రాష్ట్ర ప్రభుత్వం వారు 1500 రూపాయల విలువైన అవార్డు యిచ్చి ఉత్తమ గుజరాతీ తారగా యీమెను నిర్ణయించటమే. ఆరిఫర్ విశ్వవిద్యాలయంలో ఉర్దూ చదువుకున్న యీ తబస్సుమ్ నటించటమే కాదు, వుర్దూలో పాయట్రీ అనగా పద్యాలు కూడా రాస్తుంది. మీనాకుమారికి కవయిత్రిగా యిది పరిచయ పేరుంది. ఇప్పుడు తబస్సుమ్ నెహ్రూగారి కుటుంబం మీద 500 గేయాలు గల 'ద్విపద'కావ్యాన్ని రాసేసి మీనాకుమారికి పోటీ పడింది. తబస్సుమ్‌కు భరతనాట్యం కూడా వచ్చును.

మ్యూనిచ్ (వ. జర్మనీ)లో నటీ నిర్వహించబడిన శిరోజాలంకరణ ప్రదర్శన (కోసీ) ప్రెంచి మాస్టర్ ఫెగాల్ ఆధ్వర్యంలో కొత్త ఫ్యాషన్లు సృష్టించాడు. అతడు సృష్టించిన శిరోజాలంకరణలు యీ చిత్రంలో వున్నాయి.

పశ్చిమ జర్మన్ చలనచిత్ర రంగంలో బాక్సాఫీసుకిటుకు ఏమంటే ఈ యువ నటీనటుల జంట. "యుషేగ్లాన్, రాయ్‌బ్లాక్"



చిన్నపిల్లల చదువులు
శ్రీ గిజా గెడ్డు
3, 4, 5 తరగతులకు
ప్రతి గైడునందు అన్ని సబ్జక్టు ఉంటాయి!
రచన:
శ్రీ బి. శోభనాచలం

ట్రయినింగు
స్టేషనరీ సామాన్లు, టెలిఫోన్ ఆపరేటరు ఉద్యోగములకు శిక్షణ ... నుల ... వ్రాయు నిమ్ N T T. College Recg. Suryaraopet, Vijayawada-2

వాయిదాలరూపేణ
STANDARD
వాయిదాలరూపేణ రిజిస్టర్డ్ 3 బాండ్లు ఆకర్షణీయమైన డివిడెండ్ రిజిస్టర్డ్ రిటర్నుతో 3 లక్షలకు 5% వడ్డీ పునః
వాయిదాలరూపేణ అన్నిరకాల వస్తువులకు పంపగలము
AMBA AGENCIES (5) MODEL TOWN, DELHI-9

నిర్యాణము
కాకరాల రాజారావు
(Son of Dr. K. Dharma Rao, Eluru)
విమాన పైలటు శిక్షణ పొందుతూ
భువనేశ్వర్‌లో మరణం
జననం: 26-12-49 మరణం 1-1-70
May his soul rest in Peice.
Inserted by Relitives & Friends

మూడు ప్రణాళికలలో మత్స్యశాఖ మందగమనం

కేటాయింపు విషయంలో ఆంధ్రపై చిన్నచూపు

స్వకీయ విత్తేరి

విశాఖపట్టణం జనవరి 8: ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే, ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ గత మూడు ప్రణాళికలలోనూ పురోగమించిందంటే నమ్మశక్యంగా లేదనే చెప్పుకోవాలి. ఈ విషయం ఈ శాఖ మంత్రిగారే ఈ మధ్య రూఢి చేశారు. ఆంధ్రలో ఇప్పటికి 200 మర బోట్లు, మాత్రమే పనిచేస్తూ సాగిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలలో మహారాష్ట్రలో 2500 గుజరాత్ 1874 కేరళ 1500 మద్రాస 1200 పెండిచేరి 700, పెండిచేరిలో వున్నప్పుడు సముద్రతీరము మొత్తముమీద సముద్ర తీరములో పదోవంతుమాత్రమే. నాలుగవ ప్రణాళికలో పెంపొందించ తలచిన మొత్తము పడవలు దేశంలో అంచనాల ప్రకారం 800 చిన్న పడవలు 300 పెద్ద పడవలు. ఈ అంచనాలలో ఆంధ్రకు 200 చిన్నవీ పెద్దవీ కలిసి కేటాయించారు.

డబ్బు రూపంలో ఆంధ్రకు 138 లక్షలు ఇచ్చారు. మద్రాసుకు 241 లక్షలు మహారాష్ట్రకు 261 లక్షలు కేరళకు 327 లక్షలు, నాలుగవ ప్రణాళికలో కేటాయించిన మొత్తములు ఆంధ్ర 135 లక్షలు గుజరాత్ 275 లక్షలు పెండిచేరి 308 లక్షలు మహారాష్ట్ర 370 లక్షలు మద్రాసు 450 లక్షలు కేరళ 8.0 లక్షలు.

ఈ విషయాలు మత్స్యశాఖామంత్రి శ్రీ ఎస్ ఆర్. వీ. ఎస్. అప్పలనాయుడు ఇక్కడ జరిగిన మత్స్య శాఖ సలహా సంఘములో బయటపెట్టారు.

ఈ విషయములు మంత్రి బయటపెట్టటమువల్లను వారికి పూర్వము మంత్రి వారి నిబ్బందుల అలక్ష్యమూ — అశ్రద్ధ — కేంద్ర ప్రభుత్వము దగ్గర ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వనకు పలుకుబడిలేదనే విషయాన్ని ప్రజలకు చెప్పారు.

అయితే అప్పుడు పోర్టులో పాటు చేపల రేవు నిర్మాణమునకు కృషి చెయ్యాలని సలహా సంఘము ధృవీకరణ చేశారు.

చేపల రేవు విశాఖ పట్టణంలో నిర్మించాలనే నినాదమూ కృషి బహుశా 15 సంవత్సరము. క్రితం ప్రారంభంకావటం ఇప్పటికి మళ్లీ చేపల రేవు నిర్మాణమునకు కృషి శ్రీ అప్పలనాయుడు మొదలు పెట్టారనే గిరి నిరంతర ప్రచారం వల్ల తెలుస్తుంది. కృషికన్న ప్రచారం ఎక్కువ జరుగుతూందేమోనని అనుమానాన్ని శ్రీ అప్పల నాయుడు ప్రజలలో కలిగించారు.

ఇలాగే విశాఖయాత్రా మంత్రిణి శ్రీమతి కోడాన్నిస్త్రీ ప్రచారం ఎక్కువ చేస్తున్నారు. మత్స్య విభాగ శాఖలలో ప్రచారము ఎక్కువ జరుగుతూంది. ఈ విషయములు ముఖ్య మంత్రిగానీ, మంత్రి మండలి గానీ ఆలోచించటట్లు గానీ ఏలా సాధించాలో అనే విషయాలు అన్వేషించినట్లు గానీ వార్తలు లేవు.

ఇక్కడ జరిగిన మత్స్య సలహా సంఘము సమావేశములో 37 అడుగుల పడవలు, వ్యవహారంలో — ఇక ముందు చేపలు జాలరులకే కాకుండా ఇతరులకు కూడా ఇచ్చి ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ తీర్మానము కేవలము రాజకీయము. కన్ని రేవు జాలరులు ఇప్పుడు మరపడవలు జాలరులు కాకుండా వున్న వారికి ఇవ్వటమువల్లను — తమ వృత్తికి తమ వ్యాపారమునకూ ధరలకూ ముప్పు గుర్తించబడి వేదనపడుతున్నారు.

ఈ మధ్య మర పడవలు కలిసికట్టుగా ... లకు జరిగిన సంఘటనలు కొందరి ప్రాణములు పోవటము జగద్విదితము. 37 అడుగుల చేపల పడవలు చేపలను జాలరులకే కాక ఇతరులకు ఇవ్వటంలో తీర్మానము ... వృత్తి తీసివేయటమే కాక వారి ... ఎక్కువ ధనవంతులకు రాజకీయ ఒత్తిడులు వలనట్లే సరి ఏ ఫిర్యాదులవలనా ఇవ్వటము జరగుతుంది. జాలరులు ధనికులతో ముందు ఆగలేరు. ప్రభుత్వముగారు సమస్యలు ఎక్కువ అవుతాయి.

జాలరులకు ప్రభుత్వము ఎటువంటి సహాయమూ క్రియా రూపకం! అందజేయటంలేదు.

జాలరులు కాని వారికి 37 అడుగుల బోట్లు లుప్పటంలో అర్థం లేదు. జాలరులకు ఒక సహకార సంఘమునేర్పాటు చేసి వారి ఆర్థిక స్థితిమతు పెంచటం ప్రభుత్వం కర్తవ్యంగా భావించాలి.

ఒక బాలుడు నదియా దాటు వేళ పెద్దవాడైపోయిన బండారం!
ఒట్టు కాసుపై పూట్లు తిరగడం తప్పేకాదు
అది ప్రజా సేవకైతే కాదు
పాపాన్ని దాటికితే, మంత్రి పదవినను
అందరికీ మేలుబాటయే పాత్రం ప్లానులేక పాలేదు!
కథ, చిత్రానువాదం, దర్శకత్వం N.T. రామారావు
నిర్మాత: శ్రీ బి. వి. రామారావు
ఎన్.టి.ఆర్. ప్రొడక్షన్స్ వారి సమర్పణలో
పిల్లలూ పిల్లలూ

THE ANDHRA BANK LTD
మా బ్యాంకుయొక్క సేవపొందుటకు
మీరు డిపాజిట్టు చేయవలసిన
మొత్తం 5- రూపాయలు మాత్రమే!
మీరు ఆంధ్రాబ్యాంకులో రూ 5/ ల మొత్తముతో సేవింగ్సు ఖాతా ప్రారంభించినంతనే, మా సేవలను చక్రవడ్డీతోసహా పొందవచ్చును.
● ఫిక్సెడ్ డిపాజిట్లు — 6½% శాతమువరకు
● సేవింగ్సు డిపాజిట్లు — 3½% శాతము వరకు
● రికరింగ్ డిపాజిట్లు — 7% శాతము వరకు
ప్రతివ్యక్తి ఆంధ్రా బ్యాంకుయొక్క ప్రముఖ వ్యక్తే!
మా బ్యాంకు తెరచిఉన్న అన్నివేళలా మీరు మీ ఖాతాధనము పొంద వసకులున్నవి. ఉచితముగా మెయిలుట్రాన్స్‌ఫర్, చెక్కుపుస్తకాలు మున్నగు అనేక వసకులున్నవి.
ఇంతేకాదు—మీకు సేవింగ్సు ఎకౌంటుగాని కరెంటు ఎకౌంటుగాని, విరిఉన్నావరే కావలసినవో ఋణములుకూడ లభించును.
ఆంధ్రాబ్యాంకు మరియొక బ్యాంకుకాదు
ఇది మీ బ్యాంకు—
కె. గోపాలరావు
చైర్మన్
యమ. వి. సుబ్బారావు
జనరల్ మేనేజర్
ది ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్
(ఆంధ్రప్రదేశమున అధికమైన బ్రాంచీలుగల బ్యాంకు)
సెంట్రల్ ఆఫీసు: సుల్తాన్‌బజార్ హైదరాబాద్

బాంబాయిలో భారీఖర్చుతో నిర్మించిన
గొప్పతెలుగుచిత్రం!
ఎదురులేని సూపర్ హిట్టుగా
శోభన్‌బాబు
నాటికి నేటికీ స్టంట్ కింగ్
నాడియా నటించిన
బ్రహ్మాండ పిక్చర్స్
భలేగోడవారి
మరియు నూతన అందాలతారలు
సునంద-యామిని
కన్నించినవించే కె.వి. చలం
BASANT PICTURES
రేపే ఈడిగువకేంద్రాల్లో విడుదల!

విజయవాడ- శ్రీమారుతీ	ఫైజాగ్- చిత్రాలయ
రాజమండ్రి- జయశ్రీ	కాకినాడ- లక్ష్మీ
గుంటూరు- రాధాకృష్ణ	మచిలీపట్నం- కృష్ణకిశోర్
నెల్లూరు- న్యూటాకీ	తెనాలి- రాజ్యంపిక్చర్
భీమవరం- ఎస్.ఆర్.కె	ఏలూరు- పాండురంగా
పాండురంగా	
విజయనగరం- న్యూటాకీస్	శ్రీకాకుళం- ఆంజనేయ
అమలాపురం- వెంకటేశ్వర DE-LUX	గుడివాడ- గౌరీశంకర్
బరాల- శాంతి	తాడేపల్లిగూడెం- రేలంగి చిత్ర మందిర్
హైదరాబాద్- సాగర్	బకింహామ్‌పేట్- అలంకార్
వరంగల్- సరోజ్	కర్నూలు సాయిబాబా
కడప- భాస్కర్	తిరుపతి పళనిపిక్చర్

ఉదయం ఆటతో ప్రారంభం!
ఆటపాటలు సంగీతం
ఆరుద్ర చక్రవర్తి
పూర్ణా ఆర్ట్ పిక్చర్స్
బిరాజాన-దర్శకుడు:
హెచ్.బి.వాడియా
NAVRANG
హాలీవుడ్ చిత్రాలతో సరిసాటిగా మేటి తెలుగు చిత్రం!

శ్రీదుర్గామహల్లో
17 వవారం
జాంపండులాంటి గుంట
జిట్టుకట్టరో అది
జారిపోతె దొరికాని
పట్టుపట్టరోయ్!..
చిత్రకళ్పన
బుద్ధిమంతుడు
దర్శకుడు బాలు
కథ మల్లాది వెంకటరమణ
నిర్మాత N.S. మూర్తి
సంగీతం మహాదేవన్
కె.పి.టి. వెంకటేశ్వరి
లక్ష్మీ విడుదల
KARSHINI

ప్రభాత్ టాకీస్.....హైదరాబాద్
రాజేశ్వర టాకీస్.....సికిందరాబాద్
శేష్ మహల్.....విజయవాడ
శ్రీ దుర్గా కళామందిర్...వరంగల్
నాజ్ అప్సర థియేటర్... గుంటూరు
అప్సర థియేటర్.....రాజమండ్రి
100 వ రోజు
జెమినీ సమర్పించు
మనుషులు మారాలి
దర్శకత్వం: వి. మధుసూదనరావు

10-1-70 తేదీ విజయవాడ గాంధీ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో సాయంత్రము 4 గంటలకు శతదినోత్సవము జరుగును
11-1-70 తేదీన హైదరాబాద్, ప్రభాత్ టాకీస్ లో ఉదయం 10 గంటలకు శతదినోత్సవం జరుగును



సంయుక్తం 12 వ వారం
విజయవాడ-శ్రీరామ
రాజమండ్రి-జయశ్రీ
పూర్ణా ఆర్ట్ పిక్చర్స్
మాతృదేవత
కథ-కళాప్రపూర్ణ పి. సత్యనారాయణ; అట్లూరి పూర్ణచంద్రరావు. యమ్. చంద్రశేఖర్
ప్రొడక్షన్: ప్రత్యాగాత్మ. మ్యూజిక్: కె.వి. మహాదేవన్. కెమెరా: శేఖర్ సింగ్
NAVRANG
పూర్ణా కలర్
Kalaniketan

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gadhinagar Vijayawada-3. Editor: S. Sambhu Prasad Phone: Vijayawada 5667 & 5226.